# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 08-03-2024 | సంపుటి: 16 సంచిక: 352 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**డీఏ 50 శాతానికి పెంపు**



న్యూఢిల్లీ,మార్చి7: 7వ వేతన సంఘం ప్రతిపాదనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50 శాతానికి డీఏ పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర మిగతా 2లో..

## మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ బృందం



హైదరాబాద్,మార్చి7: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలను పరిశీలించేందుకు వచ్చిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల బృందం రంగంలోకి దిగింది. బుధవారం రాత్రి హనుమకొండలో బస చేసిన అధికారుల బృందం గురువారం ఉదయాన్నే మిగతా 2లో..





మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

అంటే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల హామీ

అటల్ సేతు, అతి పొడవైన సముద్ర వంతెన వంతెన,
చీనాబ్, ప్రపంచంలోని అత్యంత ఎత్తైన రైల్ ఆర్చ్ వంతెన

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

హమారా సంకల్ప్ వికసిత భారత్


## బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో అభివృద్ధి వెనక్కి

హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా

రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు సిఎం శంకుస్థాపన

ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి



హైదరాబాద్,మార్చి7: పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు


- ఎమ్మెల్సీలను నియమించే అధికారం కేబినేట్‌దే
- అభ్యంతరాలు ఉంటే తిప్పి పంపాలే తప్ప
- కోదండరామ్, అమిర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదు
- గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు



హైదరాబాద్,మార్చి7: ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ మిగతా 2లో..

## శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

- శివరాత్రికి ఏడుపాయల ముస్తాబు
- వనదుర్గామాతకు ఘనంగా జాతర
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- కాకతీయ కళావైభవం వేయిస్తంభాల గుడి
- శివరాత్రి వేడుకలకు ముస్తాబు
- కొమురవెల్లి మల్లన్నకు పెద్దపట్నం
- వేములవాడలో భారీ ఏర్పాట్లు
- మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు
- జంటనగరాల నుంచి పలు ప్రాంతాలకు సర్వీసులు



మెదక్,మార్చి7: మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగతాయి. శివరాత్రిని పురస్కరించుకుని ఇక్కడ పెద్దఎత్తున జాతర జరగనుంది. ఏటా మహాశివరాత్రి సందర్భంగా మిగతా 12లో..


## మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్

- వారే నిన్ను ఖతంచేస్తారు జాగ్రత్త
- రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి
- కాళేశ్రం రిపేర్ చేయకుండా డ్రామాలు
- కరీంనగర్ బిఆర్ఎస్ సభలో కేటీఆర్ విమర్శలు
- వర్షపాతంపై సిఎం రేవంత్ తప్పుడు సమాచారం
- గతేడాది 14శాతం అత్యధిక వర్షపాతం
- లోటు వర్షపాతం పేరుతో అబద్ధాలు: కేటీఆర్

కరీంనగర్,మార్చి7: మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మిగతా 2లో..


అతి పెద్ద ప్రాపర్టీ షో

CREDAI HYDERABAD




TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

8/9/10 MARCH 2024 HITEX, HYD.



శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం & విద్యా శాఖ మంత్రి



శ్రీ మల్లు భట్టి విక్రమార్క
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రి



శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & హౌసింగ్ మంత్రి, సమాచార మంత్రి

ప్రారంభోత్సవం 10:00 am, 8th March'24.

Title Sponsor: APARNA Lead the future

Powered by: VASAVI GROUP You dream. We deliver.

Palladium Plus Sponsor: 360 LIFE ULTRA-LUXURY HIGH RISE

Palladium Sponsor: HONER HOMES

Platinum Plus Sponsors: MY HOME GROUP, TERMINUS FINISH STRONG

Platinum Sponsors: SMR HOLDINGS, Janapriya UPSCALE, Vertex LIVING MODERNISED Since 1994, indis, RAJAPUSHPA PROPERTIES PVT LTD, PrimarK, RAMKY ESTATES, Hallmark, SUMADHURA, CYBERCITY, AURO REALTY, ASBL, urbanrise, NAMISHREE, GREENMARK DEVELOPERS

Diamond Sponsors: OORJITA, RV NIRMAAN PRIVATE LIMITED, JAIN CONSTRUCTIONS, VEEKAY, SATTVA, WESTERN CONSTRUCTIONS WINDSOR PARK LLP, sunshine developers

/credaihyderabad

# సంపాదకీయం

## మహిళాభ్యుదయం మన సంకల్పం కావాలి !

ఏటా మహిళా సదస్సుల..మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. మహిళలను గౌరవిస్తున్న మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. జివిఎస్టీ రాబుడులను ఎలా పెంచాలన్న ఆలోచన తప్ప ఇలాంటి విషయాల్లో చిత్తశుద్ది లేదు. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. మహిళా బిల్లుకు సంబంధించి బిల్లు పాస్ యినా అది అప్పుడే అందుబాటులోకి రాలేదు. దానికి మరో ఐదేళ్లు వేచిచూడాల్సి రాక తప్పదు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ తప్ప వారికి మేలు చేయాలన్న పట్టుదల, చిత్తశుద్ది మోడీలో లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లోనే వారికి రిజర్వేషన్లు అమలయివుంటే బాగుండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుం టున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. బేటీపడావో.. బేటీ బచావో ఓ నినాదంగా మారింది. కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉండేది. కానీ అలా జరగలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. అందుకే చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలుచేసివుంటే బాగుండేది. పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు.వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యాకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో ..బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి.మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది.

## ఎమ్మెల్సీల నియామకం
# చెల్లదు



మొదటిపేజీ తరువాయి..

చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది. కొత్తగా ఎమ్మెల్సీల నియామక పక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను సూచిస్తూ గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ తమిళిసై రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల నియమించింది. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్ పై విచారణ తేలేంత వరకు ఎమ్మెల్సీల నియామకాలను ఆపాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించవద్దని మండలి చైర్మన్ ను ఆదేశించింది. దాంతో కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది.

## బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో
# అభివృద్ధి వెనక్కి

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను



పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్ల పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేశామన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

## మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగిం చారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన **420** హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.



తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే ఎ÷÷లటైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్‌ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకోని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో వర్షపాతం నమోదుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షపాతంపై ముఖ్యమంత్రివి అబద్దాలని చెప్పారు. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం **2023-24** సంవత్సరానికి సాధారణం కంటే **14** శాతం ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైందని తెలిపారు. నీటి సమస్యలు తీర్చే సామర్థ్యం లేక.. లోటు వర్షపాతమంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సత్యదూరమైన మాట్లాడటం పట్ల తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంపై రేవంత్ వ్యాఖ్యలు ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు.లెక్కల ప్రకారం **2023-24** సంవత్సరానికి సాధారణానికంటే **14**శాతం ఎక్కువ వర్షపాతం తెలంగాణలో నమోదు అయ్యింది. నీటి సమస్యలని తీర్చే చేవలేక, చేతకాక .. లోటు వర్షపాతం అని మాట్లాడడం విడ్డూరం అన్నారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు సత్యదూరపు మాటలు మాట్లాడుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత వారి ప్రవర్తన చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకొంటున్నారు. ల్గ÷తు సమస్యలు తీర్చడం మాట అటుంచి, తెలంగాణ రైతాంగానికి మూడు నెలల్లోనే స్కాంగ్రెస్ చేతగానితనం పూర్తిగా అర్థమయ్యిందని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు
# గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గం సమావేశంలో డీఏ పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. 7వ వేతన సంఘం సిఫారసుల ప్రకారం డీఏ 50 శాతానికి చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వ



సిబ్బందికి చెల్లించాల్సిన ఇంటి అద్దె భత్యం, పిల్లల విద్యా భత్యం, రవాణా భత్యం కూడా పెరుగుతాయి. హెూమ్ పే ప్యాకెట్ అమలు చేసినప్పుడు డీఏ, డీఆర్ పెంపుదల 2024 జనవరి 1 నుంచి అమలులోకి వస్తుంది. మునుపటి నెలల బకాయిలతోపాటు పొందుతారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పారిశ్రామిక కార్మికుల కోసం తాజా వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా లెక్కిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ బ్యూరో ప్రతి నెలా ఈ డేటాను ప్రచురిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా జనవరి, జూలైలో సంవత్సరానికి రెండుసార్లు డీఏను సవరిస్తుంది. 2023 అక్టోబర్ లో కేంద్ర కేబినెట్ డీఏ 4 శాతం పెంచింది. దీంతో 46 శాతానికి చేరింది. డీఏ పెంపునకు గ 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా గుర్తింపు పొందిన ఫార్ములానే అనుసరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ అదనపు వాయిదాను విడుదల చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2023 జూలై 1 ధరల పెరుగుదలను భర్తీ చేయడానికి ప్రాథమిక చెల్లింపు, పెన్షన్‌లో ప్రస్తుతం ఉన్న 42 శాతం రేటు కంటే 4 శాతం పెరుగుదలను సూచిస్తుంది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా ఆమోదించారు డీఏ, డీఆర్ రెండింటి కారణంగా కేంద్ర ఖజానాపై ప్రభావం సంవత్సరానికి రూ.12,857 కోట్లుగా ఉంటుంది. దీని వల్ల దాదాపు 48.67 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 67.95 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారు.

## మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన
# ఎన్‌డీఎస్‌ఏ బృందం

మొదటిపేజీ తరువాయి..

మేడిగడ్డ బ్యారేజీ వద్దకు వెళ్లింది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఐదుగురు



సభ్యుల బృందం మొదటగా ఎల్ అండ్ టీ గెస్ట్‌హౌస్‌లో అధికారులతో భేటీ అయ్యారు. ఆ తర్వాత బ్యారేజీ వద్ద ఏడో బ్లాక్‌లో కుంగిపోయిన ప్రాంతం.. దిగువ భాగంలో ఏర్పడిన పగుళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గేట్ల సామర్థ్యం, కుంగుబాటుకు కారణాలపై ఈ కమిటీ పూర్తిగా అధ్యయనం చేయనుంది. ఇక్కడ పరిశీలన పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలనూ కమిటీ పరిశీలించనుంది. పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల గడువు విధించింది.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం.09/Dy.CSTE/C-I/SC/2023-24 Dated 05.03.2024**
PUB/0228

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలీకమ్యూనికేషన్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-1), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, కాంపిటెంట్ అథారిటీ ఆమోదంతో కింది పని కోసం **27.03.2024, 15.00 గంటల** వరకు ఇ-టెండర్ (ఓపెన్)ని ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **టెండర్ నం.** : No.C-SG-C-365-208A-2024 **పని పేరు:** 1) దక్షిణ మధ్య రైల్వే మీదుగా హైదరాబాద్ డివిజన్‌లోని మనోహరాబాద్ -కొత్తపల్లి మరియు దేవరకద్ర-కృష్ణా సెక్షన్‌ల కొత్త స్టేషన్లలో ప్రయాణీకుల సౌకర్యాల సప్లై ఇన్‌స్టాలేషన్ మరియు కమీషనింగ్ 2) దక్షిణ మధ్య రైల్వేలోని SC డివిజన్‌లోని KZJ-BPQ సెక్షన్ మధ్య 3వ లైన్ పనికి సంబంధించి SKZR స్టేషన్‌లో PF నెం 3పై కోచ్ ఇండికేషన్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు 3) ద.మ. రైల్వే యొక్క నాందేడ్ డివిజన్ జల్నా స్టేషన్‌లో కొత్తగా ప్రారంభించబడిన పిట్ లైన్, సర్వీస్ బిల్డింగ్, IOH షెడ్‌కి CCTV, ఇంటర్నెట్ మరియు ఫోన్ కనెక్టివిటీని అందించడం. **సుమారు విలువ (రూ.)**: 8,80,91,828.20 పైసలు. **బిడ్ సెక్యూరిటీ (రూ.)**: 5,90,500/- **పూర్తిచేయుకాలం** : 9 నెలలు.

1)బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **https://ireps.gov.in** వెబ్‌సైట్‌కి లాగిన్ చేయండి.
2) బిడ్ సెక్యూరిటీ చెల్లింపు ఇ-చెల్లింపు గేట్‌వే ద్వారా నగదు రూపంలో జమ చేయాలి లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా సమర్పించాలి.
3) టెండర్ సమర్పణ వ్యవధిలో టెండరుదారులు తమ ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు, ఇది టెండర్ మూసివేయడానికి పదిహేను రోజుల ముందు ఉంటుంది.
టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమైన తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరర్లు చూడాలి.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం
A0290 ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్-I), సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ **www.ireps.gov.in** లేదా **http://www.scr.indianrailways.gov.in** దర్శించండి


### అత్యవసర కేబినెట్ భేటీకి కేజ్రీవాల్ పిలుపు

న్యూఢిల్లీ,మార్చి7: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర కేబినెట్ భేటీకి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 4 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. కేజ్రీవాల్ నివాసంలో కేబినెట్ భేటీ జరగనుంది. ఇదిలా ఉంటే త్వరలోనే దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. అత్యధిక సీట్లు సాధించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ సన్నద్ధమవుతోంది. ప్రాముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఏడు లోక్‌సభ స్థానాలు కైవసం చేసుకునేందుకు ఆప్ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ప్రజలను మచ్చిక చేసుకునేందుకు ఓటర్లపై వరాలు కురిపించేందుకు కేజ్రీవాల్ సర్కార్ రెడీ అవుతోంది. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అయితే త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మరింత లబ్ధిపొందేందుకు విద్యుత్ సబ్సిడీ పథకాన్ని విస్తరించాలని కేజ్రీవాల్ ప్రభుత్వం ఆలోచిస్తోంది.


తెలంగాణ ప్రభుత్వం
**సూపరింటెండెంట్ వారి కార్యాలయం, నిలోఫర్ హాస్పిటల్, హైదరాబాద్**
RC.No. E4/N.H/2024/534 **షోకాజ్ నోటీసు** Dt: .03.2024

శ్రీ పి రాజేష్, ఈ ఆసుపత్రి స్వీపర్ అనధికారికంగా 23.05.2023 నుండి ఇప్పటి వరకు అంటే 02.03.3034 వరకు విధులకు గైర్హాజరయ్యారు. అతనికి MPHEO ద్వారా షోకాజ్ నోటీసు అందజేయబడింది, సూచన 1లో ఉదహరించిన విధంగా వివరణతో వెంటనే డ్యూటీకి రిపోర్ట్ చేయవలసిందిగా కోరడమైనది. రిఫరెన్స్ 2 ప్రకారం నిరంతరంగా విధులకు గైర్హాజరు కావడం వల్ల షోకాజ్ నోటీసు వ్యక్తికి అందజేయలేదని MPHEO, క్లాస్-IV ఉద్యోగుల ఇన్‌చార్జ్ పేర్కొనడం జరిగింది. అందువల్ల, ఈ ఆసుపత్రికి చెందిన శ్రీ పి. రాజేష్ స్వీపర్‌ని పేపర్ నోటిఫికేషన్ ద్వారా వివరణతో వెంటనే డ్యూటీకి రిపోర్టు చేయాలని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు, లేని పక్షంలో అతనిపై CCA నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్య తీసుకోబడుతుంది. ఈ లేఖ యొక్క రసీదుని దయచేసి అంగీకరించండి.

సం/- సూపరింటెండెంట్
నీలోఫర్ హాస్పిటల్, హైదరాబాద్
DIPR R.O. No. : 2949-DP/CL/ADVT/1/2023-24, Date: 07-03-2024

## మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 7 ప్రజాజ్యోతి



నిర్మల్ జిల్లా సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన పాలడే శ్రీనివాస్ తండ్రి దేవన్న వయస్సు 43 సంబీ గత కొన్ని సంవ త్సరాల నుండి మద్యానికి బానిసై ఇంట్లో ఎలాంటి పని చేయకుండా తాగుతూ తిరుగుతు న్నాడని తన కుటుంబ సభ్యులు మృతు ని భార్య తనకు 11 సంవత్సరాల పాప ఉండటం వలన పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే గల వ్యక్తివి నువ్వు ప్రతిరోజు తాగుతూ తిరుగుతూ ఉంటే ఎలా అని వృత్తిని భార్య తల్లి అనడం వలన తేదీ 01 మార్చ్ 24 రోజున సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లి పోగా రాత్రి అయిన ఇంటికి రాలేదని తన కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్ళ గా తన తోటలో పడి ఉన్న మృతుడి దగ్గరికి వెళ్లి చూడగా తన వద్ద ఏదో గుర్తు తెలియని పురుగుల మందు వాసన వస్తుందని గమనించగా వెంటనే అదే రోజు ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ తేదీ 7 మార్చ్ 24 రోజున మధ్యాహ్నం12,06 గంటల సమయంలో తన భర్త పాలడే శ్రీని వాస్ చనిపోయాడని మృతుడి భార్య దరఖాస్తు ఇవ్వగా సోన్ పోలీస్ అధికారులు ఎస్ ఐ ఎస్ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు

## సిఐటియు ఆధ్వర్యంలో ...

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ







నిర్మల్ మార్చి 7 ( ప్రజాజ్యోతి)

ఈరోజు సిఐటియు జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను ఘనంగా నిర్వహించారు సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐ టి యు అనుబంధం) జిల్లా అధ్యక్షులు ఏ. రాజమణి , జిల్లా కార్యదర్శి బి. లలిత , జిల్లా ఉపాధ్యక్షులు గంగామణి,జిల్లా కోశాధికారి శైలజ, వారు మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం తర్వాత యంత్రాలు రావడం యంత్రాలతో పోటీపడి కార్మికులు పనిచేయాల్సి రావడం గాలి వెలుతురు లేని రూముల్లో పనిచేయాల్సి రావటం పురుషుల జీతంలో సగం స్త్రీలకు, బాల కార్మికులకు ఇవ్వడం జరిగేది. 14 నుంచి 18 గంటల పని ఉండేది. దీనికి వ్యతిరేకంగా 1820లో ఇంగ్లాండ్లో రెడీమేడ్ దుస్తుల ఫ్యాక్టరీలలో కుట్టు పని చేసే మహిళలు సమ్మె చేశారు. మెరుగైన పని పరిస్థితులు ,వేతనాల పెంపు, పని గంటల తగ్గింపు కోసం పెద్ద ఎత్తున సమ్మె చేశారు. 1857లో మార్చి 8న న్యూయార్క్ నగరంలో బట్టల మిల్లు కార్మికులు సమ్మె చేశారు. మెరుగైన పని పరిస్థితులు, వేతనాల పెంపు, పని గంటల తగ్గింపుతో పాటు, మహిళలకు ఓటు హక్కు కావాలని పెద్ద ఎత్తున సమ్మె జరిగింది. 13 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మహిళా కార్మికులపై నిర్బంధంగా తలుపులు మూసి రూమ్ లో వేసి కాల్పులు జరిపి 146 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఇలాంటి సంఘటనలు 1907లో జర్మనీలో అంతర్జాతీయ మొదటి మహిళా సదస్సు జరిగింది. 1910 లో రెండవ అంతర్జాతీయ సదస్సు 17 దేశాల నుండి వంద మంది ప్రతినిధులతో జరిగింది. ఈ సదస్సు నుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని పిలుపునిచ్చారు. నాటి నుంచి నేటి వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతా ఉంది . 19 17లో సోషలిస్ట్ రష్యాలో విప్లవం విజయవంతం అయ్యాక ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చింది. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది. కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు మహిళా కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించారు. మన దేశంలో శ్రమను గుర్తించాలని , మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, బిజెపి కార్పొరేటు మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దామని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది. లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలని మహిళలు, పిల్లలపై అత్యాచారాలు హింస పెరిగిందని, సమాన పనికి - సమాన వేతనం కావాలని డిమాండ్ చేశారు. బిజెపి 2014లో అధికారంలోకి వచ్చాక మహిళలపై అనేక అత్యాచారాలు హింస పెరిగింది .గుజరాత్ లో బిజెపి ప్రభుత్వం హాయంలో బిల్ కిస్ భానుపై అత్యాచారం చేసి కోర్టు శిక్షిస్తే గుజరాత్ బిజెపి ప్రభుత్వం వారిని సత్ప్రవర్తన కలిగిన ఖైదీలుగా గుర్తించి వారికి జైలు నుండి విడుదల చేశారు. జైలు నుండి విడుదల చేసి వారికి పూలదండలు వేసి శాలువాలు కప్పి ఊరేగింపు చేశారు. మణిపూర్లో బిజెపి ప్రభుత్వం ఇద్దరు గిరిజన మహిళలపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించింది. మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులు అనేకం జరిగాయి. బిజెపి పార్లమెంటు సభ్యులు బిజ్ భూషణ్ చరణ్ సింగ్కు బాసటగా బిజెపి కేంద్ర ప్రభుత్వం నిలిచింది. హత్రాస్ సంఘటన 20 ఏళ్ల అమ్మాయిపై అత్యాచారం చేసి తల్లిదండ్రులకు చెప్తామంటే నాలిక కోసి హత్య చేసింది . ఇలాంటి కార్పొరేట్ అనుకూల, మతోన్మాద బీజేపీని 2024లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డి . పోశెట్టి,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవిక,లావణ్య,రమ్య, జిల్లా నాయకులు తేజ,చిత్ర, పరదాన, ప్రేమల, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వీడీసీ ఆధ్వర్యంలో ఎస్సై కి సన్మానం



నేరడిగొండ మార్చి 7 (ప్రజా జ్యోతి):

మండలంలోని కుప్టి గ్రామంలో గురువారం విడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై శ్రీకాంత్,ని ఘనంగా పూలే బోకే శాలువతో సన్మానించారు, అనంతరం ఎస్సై మాట్లాడుతూ, గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం శాంతి భద్రతల కోసం సీసీటీవీ ల ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయమని అభినందించారు, శాంతి భద్రతల విషయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు, సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య నిర్వహిస్తున్న తెలంగాణ పార్కులో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రాజు యాదవ్, నరేష్ రెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, బాధ వెంకటరమణ, కళ్లెం భోజన్న, నక్క నరేష్, రమణ, వెంకటరమణ, గ్రామస్తులు యువకులు, పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### కన్నతల్లిగా లాలించగలవు, కనుసైగతో పాలించగలవు



నేరడిగొండ మార్చి 7( ప్రజాజ్యోతి) :

గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది అని ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా, మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారని, కన్నతల్లి లాగా లాలించగలవు కనుసైగలతో పాలించగలరని నేడు మహిళలు ఎంతో ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని, ఇకముందు కూడా ఉండాలని పేర్కొన్నారు, అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు, అటువంటి మహిళ లోకం శక్తికి ప్రతిగా నిర్వహించే పండు గ, మహిళలంతా సాధికారత దిశగా నడిపిం చడం కోసం, స్త్రీ శక్తిని ఎవ్వరు తట్టుకోలేరని ఎందులోనూ తక్కువ కారు అని ఇది కార్మిక ఉద్యమం నుండి పుట్టు కొచ్చిందని అందుకే ఈరోజు మహిళలు సగర్వం గా ఒకరోజు అంటూ ఉన్నదని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు, అనంతరం మండల తహసిల్దార్, సెర్ప్, మండల పరిషత్, మహిళా ఉద్యోగినిలకు శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్ర మంలో ఎంపీ ఓ లక్ష్మణ్, చక్రపాణి, ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



నేరడిగొండ మార్చి 7( ప్రజాజ్యోతి) :

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు కానిందే ఉద్ధవ్,ఆయన అనుచరులు బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని, కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించామని, కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల కాంగ్రెస్, నాయకులు గణేష్, రమేష్, నందు, సంజీవ్, నర్సింగ్, కపిల్ దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## రమాదేవిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు.



నిర్మల్ మార్చ్ 7 ( ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ నాయకురాలు రమాదేవిని లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గురువారం రోజు రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. రమాదేవిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు అధైర్య పడవద్దని మీ కొరకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ముత్తా గౌడ్,నాయకులు టీకి శ్రీనివాస్, సూరపు గంగాధర్, తమ్మ రాశి నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మందమర్రి,మార్చి 07(ప్రజా జ్యోతి)

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంద మర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ. మనోహర్ సూచించారు. గురువారం మంద మర్రి ఏరియా సిఈఆర్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకలను ముఖ్య అతిథులు ఏరియా జిఎం ఎ. మనోహర్, ఏరియా సేవ అధ్యక్షురాలు ఏ. సవిత మనోహర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరుని దీవించు, ముఖ్యంగా స్త్రీని గౌరవించు, ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారని, ఎక్కడ స్త్రీలు గౌరవిం చబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవని మన సంస్కృతి తెలుపుతుందని, కనుక నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్ల లకె కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్ ,మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజై నింగ్ , కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణ తరగ తులును ఏర్పాటు చేశామని, శిక్షణ పొందిన మహిళలు చాలా మంది సొంత యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతు న్నారని అన్నారు. మహిళలను ప్రోత్సహిం చడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుం టుందని అన్నా రు. అనంతరం మహిళా దినోత్స వం సందర్భంగా నిర్వహించు కున్న ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అంద రినీ ఎంత గానో అలరిం చాయి. ఈ కార్యక్ర మంలో స్పెషల్ గెస్ట్ శ్రీమతి వై. శారద డివై. ఎక్స్. ఇంజనీర్ ఐ సిఎడి మందమర్రి, డా. ఎం. ఉష, అడిషనల్ డివైసిఎంవో ఏరియా హాస్పిటల్ రామ కృష్ణాపూర్, ఎస్. సత్యనా రాయణ మందమర్రి ఏఐటీయుసీ బ్రాంచ్ సెక్రటరీ, ఎస్. రమేష్ సీఎంఓఏఐ ప్రెసిడెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎండి అసిఫ్ డివైపిఎం, జిఎం ఆఫీస్ మహిళ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.


## స్వచ్ఛభారత్ మిషన్ పనుల పరిశీలన



నేరడిగొండ మార్చి 7( ప్రజాజ్యోతి )

:స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం పనులను గురువారం మండల అభివృద్ధి అధికారి రాజ్ వీర్, బుద్ధికొండ, రాజుల తండా,లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఎస్ బి ఎం సంపత్ రావు, ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని సూచించారాని పనులపై పలు సూచనలు చేశారని పేర్కొన్నారు.

## రైతు గోస వీడియో సాంగ్ ను ఆవిష్కరించిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ మార్చి 7 ( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని రాజుర గ్రామానికి చెందిన బరడే భోజన్న రాసిన రైతు గోస వీడియో పాటను ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గురువారం రోజు ఆవిష్కరించారు. రచయిత, గానం, నృత్యం, అన్ని బరడే భోజన్న రూపొందించడం గర్వకారణమని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. అతి చిన్న వయసులో ఇంత మంచి పాటను అన్ని తానే రూపొందించడం యువతకు. ఆదర్శమని అన్నారు. రాబోయే కాలంలో సినీ పరిశ్రమలో మంచి పేరు సాధించాలని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరకే పోతన్న, దాసరి ప్రవీణ్, తమ్మ రాశి సురేష్, నల్లా రమేష్, రాజారాం, దేవేందర్. తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు క్రీడా పోటీల నిర్వహణ



రామకృష్ణాపూర్, మార్చి 07, (ప్రజాజ్యోతి) :

పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడ పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యాసాగర్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులతో పాటు సమాన అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన మహిళలకు చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. పారిశుద్ధ విభాగాల్లో పనిచేస్తున్న పలువురు మహిళలకు శాలువా కప్పి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యాసాగర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, మహిళలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు



మందమర్రి , మార్చి 07(ప్రజాజ్యోతి) :

మందమర్రి సీఐ, ఎస్సై, మున్సిపల్ కమిషనర్ లను గురువారం మంద మర్రి మార్కెట్ వ్యాపార కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మార్కెట్ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, సెక్రటరీ మంద తిరుమల రెడ్డి, క్యాషి యర్ కడలి శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఉన్నారు.

# కలుగొట్లలో గైనోకాలోగిస్ట్ క్యాంప్ విజయవంతం




మానవపాడు, (ప్రజా జ్యోతి,) మార్చి 07.

జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఉండవల్లి మండలం కలుగొట్ల గ్రామంలో, భవిష్య భారత్ మరియు ఎస్బిఐ ఫౌండేషన్ సంస్థ ఆద్వర్యంలో.. గురువారం అంతర్జాతీయ మహిళా



దినోత్సవ సందర్భంగా ఉచిత గైనో స్త్రీ వ్యాధి నిపుణులు క్యాంప్ నిర్వహించడం జరిగింది, ఈ క్యాంప్ డాక్టర్ అమతుల్ మరియం 160 మంది పైగా మహిళలు వైద్యం మరియు రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ సంస్థ కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ స్కీమ్ భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 07 :



అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అన్నారు. గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీనగర్ నుంచి వర్చువల్ గా 'స్వదేశీ దర్శన్'లో భాగంగా ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రారంబించి, జాతికి అంకితం చేశారు. గద్వాల ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు కేంద్ర పర్యాటక శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ , అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభ దృశ్యాన్ని ఎల్.ఈ.డి స్క్రీన్ ద్వారా వీక్షించారు. దేశంలో రూ. 6400 కోట్లతో 53 ప్రాజెక్టులకు ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్లో పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రసాద్ స్కీం భవన నిర్మాణానికి రూ.38 కోట్లు నిధులతో భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన ప్రసాద్ పథకం దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తూ టెంపుల్ టూరిజంను పెంపొందించేందుకు దోహద పడుతుందని అన్నారు. మూడు ఎకరాల స్థలంలో భక్తుల కోసం అన్నదాన సత్రం, అధునాతన వంటగది, ఓపెన్ ఎయిర్ థియేటర్, వసతి భవనం, స్నానాల గదులు, దేవాలయం నుండి పర్యాటకుల వసతి భవనం వరకు సీసీ రోడ్డు, కార్ పార్కింగ్ ఇలాంటి ఎన్నో సౌకర్యాలను దేవాలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 90 శాతం పనులు పూర్తయినవని, మిగతా పని 10 శాతం పనులు పురోగతిలో ఉన్నాయని, వీటిని త్వరగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వీరభద్రప్ప, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్, కేంద్ర టూరిజం అధికారి ప్రవీణ్ కుమార్, చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆదిశిలా క్షేత్రంలో నేడు మహాశివరాత్రి మహోత్సవములు

మల్దకల్/గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 07 :



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కె ద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. రుద్ర భూమి గా పిలువబడే మల్దకల్ క్షేత్రం వారణాసి కాశీ, శ్రీశైలం పుణ్యక్షేత్రాలతో సమానంగా ఇక్కడ ఈశ్వ రుడు పూజలందు కుంటున్నాడు. ఈ క్షేత్రాన్ని సందర్శిస్తే ప్రముఖ శైవక్షేత్రా ల సందర్శన పుణ్యం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. దీంతో ఈ క్షేత్రం హరిహారాదుల క్షేత్రం గా విలసిల్లుతూ భక్తుల పూజల అందుకు ంటున్నది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు నమక, చమకాలతో రుద్రాభిషేకం, బిల్వార్చన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. ఇక్కడ స్వామిని దర్శించుకుంటే శ్రీశైలం, కాశీ పుణ్యక్షేత్రాల దర్శనం దక్కుతుందని ప్రతీతి. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈశ్వర కటాక్షం పొందాలని వారు తెలిపారు. భక్తులకు ప్రత్యేక పూజలు కొరకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో ఎదగాలి

## పి ఆర్ టీ యు ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర బాధ్యులు విదుర్ కుమార్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో,ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ చేపడుతున్న డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రేణుక దేవిని మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ శ్వేతారెడ్డి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ చేపడుతున్న చీఫ్ సూపరిడెంట్ బాలచందర్ సమక్షంలో మఖ్తల్ మండల పిఆర్టియు సంఘ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు విదుర్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని,మన సంస్కృతిలో శక్తి స్వరూపిణిగా భావించడం సాంప్రదాయమని,మహిళలు కుటుంబ సంరక్షణ మొదలు దేశ నిర్మాణం వరకు చాలా దృఢంగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్వేత,న్యాన్సీ, ఉపాధ్యాయులు నీలి శ్రీనివాస్,మారుతి,అబ్దుల్ రహీం, మురళి ప్రసాద్, లతోపాటు కళాశాల సభార్డినేటర్లు అస్మా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి

## : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 07 :



అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహి ళా జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మహిళల ద్వార కేక్ ను కట్ చేయించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు మహి ళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి వారికి శాలు వలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడు తూ , ప్రతి రంగం లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిం దన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌ హన్, ముసిని వెంకటేశ్వర్లు, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీయుల పలు సమస్యలపై మంత్రులకు వినతి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 07 :



గురువారం అఖిలభారత పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని 33 జిల్లాల పద్మశాలి అధ్యక్షులు, కార్యదర్శు లతో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి కార్యవర్గంతో మంత్రులను కలిసి తెలంగాణలో( ఎల్ ఐ హెచ్ టి) ఇండియన్ యూని స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లో టెక్నాలజీ విద్యా సంస్థలు తేవడానికి కృషిచేసిన మన రాష్ట్ర ముఖ్య మంత్రి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ చేనేత కార్మికులు సమస్యలను తెలి యజేస్తూ, జోగులాంబ గద్వాల జిల్లా జోగులాం బ అమ్మవారు ఐదవ శక్తిపీఠం అయినా అల్లం పూర్ జోగులాంబ దేవాలయము నందు నిత్యం భక్తుల సందడి ఉంటుంది. రాష్ట్రంలో దేశంలో నలుమూలన నుంచి ఈ యొక్క ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శనానికి వస్తుంటారు. కాబట్టి వాళ్ల కొరకు, వసతి కొరకు, అన్న దానం కొరకు జిల్లా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న దాన సత్రం మరియు వసతి గృహానికి ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక ఎకరా స్థలము ప్రభుత్వ స్థలము కేటాయించాలని వినతి చేయడం జరిగినది. అదేవిధంగా గద్వాలలో చేనేత పార్కు నిర్మాణము చేపట్టాలని విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగినది. గత పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 50 ఎకరాలు చేనేత పార్కు కొరకు కేటాయించడం జరిగినది టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత పార్కు నిర్మాణము నోచుకోలేదు కాబట్టి గత పది సంవ త్సరాల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న 50 ఎకరాలు కేటాయించిన మీ యొక్క ప్రభుత్వము ఇప్పుడు కూడా ఆ యొక్క నిర్మాణము త్వరలో చేపట్టాలని నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ,ప్రధాన కార్యదర్శి జగన్నాథం,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామంత మురళి ,ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిపాటి వెంక టేష్,ప్రధాన కార్యదర్శి దామ వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంక్ ముందు

# నిరసన కార్యక్రమం



అచ్చంపేట మార్చి 7( ప్రజాజ్యోతి)

ఏఐసిసి , టీపిసిసి పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ ఆదేశానుశాల మేరకు గురువారంఅచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎస్బిఐ బ్యాంకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఎలక్టోరల్ బాండ్ల ద్వారా తన సందేహాస్పద లావాదేవీలను దాచడానికి మోడీ ప్రభుత్వం మన దేశంలోని అతిపెద్ద బ్యాంకును కవచంగా ఉపయోగించుకుంది. ఎలక్టోరల్ బాండ్ల పథకం అపారదర్శకమైనది, అప్రజాస్వామికమైనది మరియు నాశనమైన మైదానం. కానీ మోడీ ప్రభుత్వం, పిఎంఓ మరియు ఎఫ్ఎం బిజెపి ఖజానాను నింపడానికి ఆర్బిఐ, ఎన్నికల సంఘం, పార్లమెంటు మరియు ప్రతిపక్షాలను ప్రతి సంస్థను బుల్డోజర్లో ఉంచాయి. ఇప్పుడు హతాశులమైన మోడీ ప్రభుత్వం, స్ట్రాన్ని పట్టుకుని, సుప్రీంకోర్టు తీర్పును బుల్డోజ్ చేయడానికి ఎస్బిఐ ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తోంది!ఎలక్ట్రోరల్ బాండ్ పథకానికి సంబంధించిన వివరాలను సుప్రీం కోర్ట్ 06 మార్చ్ 2024 తేదీ నాటికి పూర్తి వివరాలను సమర్పించాలని చెప్పినా కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీజేపీ యొక్క విరాళాల వివరాలను సమర్పించకుండా ఇంకా సమయం కోరడాన్ని నిరసిస్తూ,బీజేపీ ,ఎస్బిఐ యొక్క చీకటి ఒప్పందాన్ని ఎత్తిచూపుతూ, నిరసిస్తూ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎస్బిఐ బ్యాంకుల ముందు ఈ యొక్క ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రఘురాం, కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, రాఘవులు సీనియర్ నాయకులు అంతటి మల్లేష్ రాజగోపాల్, తిరుపతయ్య గౌడ్,యుగేందర్ గౌడ్ గణేష్ చెన్నయ్య ఐఎన్టీయూసీ అధ్యక్షులు మహబూభ్అలి, అశోక్ కుమార్, అంబ నారాయణ, రెనయ్యా,బిట్టు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అచ్చంపేట మార్చి 7( ప్రజా జ్యోతి)

బల్మూర్ మండలంలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి సీనియర్ ఆధ్యాపకులు వెంకటయ్య అధ్యక్షత వహించారు. కళాశాల అధ్యాపకులు దుప్ సింగ్, కొర్ర ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ కుటుంబానికి ఈ ప్రపంచానికి వెలుగునిచ్చేవారు మహిళలని మహిళలు లేనిదే ఈ ప్రపంచం ఏ రంగంలో కూడా ప్రగతి సాధించలేదనేది సత్యమనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు , మహిళా ఉద్యోగులు ముంతాజ్, గాయత్రి పర్వానా, లలిత, చందు బి,రేణుక మరియు భోగరాజు నరసింహులు బాలరాజ్ ,డా.కృష్ణ గోపాల్, మల్లయ్య. కిరణ్ కుమార్ .వెంకట్ స్వామి. పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు స్థలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్లు,ఎస్పీ లు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:



రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ లు గురువారం కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. సుశీల, జిల్లా ఎస్పీ జి. సంగీత లతో కలిసి సంయుక్తంగా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,వాటికి అనువైన స్థలాలను పరిశీలించారు. ముందుగా నారాయణపేట కలెక్టర్,ఎస్పీ లు నారాయణపేట మండలంలోని ఎక్లాస్ పూర్ చెక్ పోస్టు వద్దకు చేరుకోగా అక్కడికి కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లా నుంచి గుర్మిట్ కల్ మీదుగా ఎక్లాస్ పూర్ చెక్ పోస్టు కు వచ్చిన యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి నారాయణపేట కలెక్టర్, ఎస్పీలు అక్కడి చెక్ పోస్టుతో పాటు ఎర్ర గుట్ట చెక్ పోస్టును పరిశీలించారు. అనంతరం నారాయణపేట మండలంలోని జిలాల్ పూర్ చెక్ పోస్టును, అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలో కడే చూర్, అదే సరి హద్దులో ఉన్న చెక్ పోస్ట్ ల స్థలాలను పరిశీలించారు. ఆ తర్వాత నారాయణ పేట జిల్లా పరిధిలోని చేగుంట, ఉజ్జెల్లి, కృష్ణ బ్రిడ్జి,పరిశీలించి త్వరలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం,బంగారం, ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పగడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్లు, ఎస్పీ లు ఇరు రాష్ట్రాల పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. అలాగే చెక్ పోస్ట్ ల దగ్గర పోలీస్ తో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండి విస్తృతంగా తనిఖీలు చేయాలని చెప్పారు. చెక్ పోస్ట్ లలో ఉండే అధికారులు, సిబ్బందికి తగిన వసతి, సౌకర్యాలు కల్పించాలని అక్కడి అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్ ల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తనిఖీలు నిర్వహించే సమయంలో సీ సీ కెమెరాల ద్వారా రికార్డ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్వరలో ఇరు రాష్ట్రాల పరిధిలోని సరిహద్దుల్లో తమ తమ చెక్ పోస్ట్ లను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో చెక్ పోస్టు లలో విధులు నిర్వహించాలని కలెక్టర్లు, ఎస్పీ లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డి.ఎస్.పి. నల్లపు లింగయ్య, యాద్గిరి డి.ఎస్.పి అరుణ్ కుమార్ కౌర్, , సిఐ లు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, చంద్ర శేఖర్, ఎస్.ఐ.లు వెంకటేశ్వర్లు,నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, నారాయణపేట, మాగనూరు తహాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చిట్యాల( ప్రజా జ్యోతి) మార్చి7 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రాము అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..మహిళా హక్కుల సాధన, రాజకీయ ఆర్థిక స్వాలంబనలో భాగంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉనికిని చాటుకుంటున్నారని అభివర్ణించారు. సమాజంలో సగభాగమైన మహిళా మణులు పురుషులతో సమానంగా పోటీగా పోటీ పడుతున్నారని అన్నారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందిస్తున్న అధికారులు సిబ్బందికి శాలువాతో సత్కరించి మేముంటో అందించారు.సన్మాన గ్రహీతల్లో పారిశుధ్య కార్మికురాలు పుల్ల సారమ్మ, రెవెన్యూ శాఖ తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్ సరస్వతి, వెటర్నరీ సిబ్బంది సుజాత శెట్టి, సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారిని సంజన, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు నీలిమారెడ్డి, ఐకెపి(సీసీ) రమణాదేవి. సివిల్ దవాఖాన ల్యాబ్ టెక్నీషియన్ సింధు, వ్యవసాయ విస్తరణ అధికారి సన్నీ, పంచాయతీ కార్యదర్శి(లక్ష్మీపూర్ తండా)సరిత, పోలీస్ కానిస్టేబుల్ (షీ టీం) కోమల, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, ఎంపీపీ, గుమ్మడి శ్రీదేవి ల ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి చింతల మహేందర్, ఉపాధ్యక్షుడు కాట్రేవుల ఐలయ్య, కోశాధికారి వెల్దండి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి గుర్రం శంకర్, సలహాదారులు గజనాల మహేందర్, పుల్ల రవి తేజ, కోడెల సదానందం, బోల రాజేందర్, సామల ధనంజయ, చింతల రాజశేఖర్, చింతకింది శ్రీనివాస్, చింతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



రఘునాథపల్లి, మార్చ్ 7( ప్రజాజ్యోతి): రఘునాథపల్లి మండలంలోని ఖిలషాపూర్ గ్రామానికి చెందిన యామంకి రాధిక ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబ సభ్యులను గురువారం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జెడ్పిటిసి సభ్యులు బొల్లం అజయ్( మణికంఠ ) మారుజోడు రాంబాబు పరామర్శించారు...కడియం మాట్లాడుతూ.. చిన్న వయసులోనే రాధిక మరణించడం బాధాకర విషయమే అన్నారు. మృతురాలు కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్,మర్కాపురం లక్ష్మయ్య గౌడ్,వడ్లకొండ శివకుమార్ గౌడ్, ఎదునూరు గట్టేశం, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ముందస్తు ప్రణాళిక



రఘునాథపల్లి, మార్చి 7 ( ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేశారు.. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఉన్న పోలీస్ సిఆర్పిఎఫ్ జవాన్లను కలిసి పలు సూచనలను చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరి కిషోర్ ఝా పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ఇక్కడ 49 మందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంతత ఉండేందుకు పోలీస్ కసరత్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస యాదవ్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎండిపోతున్న పంటలకు ఎస్సారెస్పీ నీటిని కెనాల్ ద్వారా అందించాలి

* పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి




మొగుళ్లపల్లి మార్చి 07(ప్రజాజ్యోతి) ఎండిపోతున్న పంటలకు ఎస్సారెస్పీ నీటిని కెనాల్ ద్వారా అందించి పంటలను కాపాడుకోవా ల్సిన బాధ్యత భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుపై ఉందని పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి అ న్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని మొట్లపల్లి, వేములపల్లి, ఎల్లారెడ్డిపల్లి, పిడిసిల్ల, ముల్కలపల్లి, గణేష్ పల్లి, కొరికిశాల, పోతుగల్లు, బద్దంపల్లి, గుండ్లకర్తి, కాసులపాడు, బంగ్లాపల్లి, గుడి పహాడ్, గ్రామాలకు చెందిన రైతులు వేసిన వరి, మొక్కజొన్న యాసంగి పంటలు ఎండిపోతున్న తరుణంలో ఎస్సారెస్పీ 13 ఆర్ ద్వారా సాగునీటిని అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీటిని అందించకుంటే పెట్టుబడికి చేసిన అప్పులు పెరిగి రైతన్నలకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్‌గా గండ్ర హరీష్ రెడ్డి ఎన్నిక



భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 7: గురువారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ఎన్నికను మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైస్ చైర్మన్ గా గెలుపొందారు టిఆర్ఎస్ పార్టీ తరపున 16 మంది అభ్యర్థులు హాజరు కాగా సరైన కోరం లేక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గ్ హాజరైనారు. ఫలితంగా అధికారులు టిఆర్ఎస్ పార్టీ తరపున వైస్ చైర్మన్ గా గండ్ర హరీష్ రెడ్డిని గెలుపొందినట్లు తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,టపాకాయలు కాల్చి రంగులు జల్లుకొని సంబరాలు జరుపుకొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల మార్చి 7, (ప్రజాజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దాట్ల యాకన్న తండ్రి యాదగిరి ఇటీవల అనా రోగ్యానికి గురై హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెన్నెముక చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించి ఆరోగ్య జాగ్రత్తలను వివరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగ ల దయాకర్ గౌడ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బీఆర్ఎ స్, బస్వ మల్లేశం, చింత రవి,nలొడంగి వెంకటేశ్వర్లు, కారుపోతుల బిక్షపతి, గోలి ఉప్పల్ రెడ్డి, కారుపోతుల తదితరులు న్నారు.

## ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి

* పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి.
* ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్.



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 7: నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అలాగే పెండింగులో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ అన్నారు,సుప్రీంకోర్టు కోర్ట్ తీర్పు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు,గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్హెచ్ఎం స్కీమ్ ఉద్యోగుల ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఅనంతరం డి ఎం అండ్ హెచ్ ఓ గారికి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు ప్రజలకు సేవ అందించడంలో ఎన్హెచ్ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు, ప్రభుత్వం వీరిని శ్రమదోపిడికి గురిచేస్తుందని అన్నారు,ముఖ్యంగా కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని గుర్తు చేశారు,కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు,అలాగే 7 నెల ఏరియాస్ బకాయిలు వెంటనే ఇవ్వాలని అన్నారు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ముఖ్యంగా 2వ ANMలు గతంలో సమ్మె చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చింది. కాని నేటి వరకు హామీని అమలు చేయడం లేదని అన్నారు, కార్యక్రమంలో సరళ, కృష్ణవేణి,ప్రవీణ్, రాజు, ప్రభాకర్, హసన్, విజయ, శ్యామల, శ్యామలత, సుజాత, శంకర్ తో పాటు ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మహబూబాబాద్ పార్లమెంటు సీటును ఆదివాసులకే కేటాయించాలి



అఖిలపక్ష ఆదివాసి సంఘాల జేఏసీ డిమాండ్

వెంకటాపురం మార్చి 7 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథిగృహం ఆవరణలో గురువారం ఆదివాసి అఖిలపక్ష సంఘాల భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ పాయం.సత్యనారాయణ బృందం అన్ని గ్రామాలలో పర్యటిస్తూ ఆదివాసీలను చైతన్యం పరుస్తూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ..త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ ఎస్టి రిజర్వుడు స్థానాన్ని నిజమైన ఆదివాసులకే అన్ని పార్టీలు పార్లమెంట్ సీటును కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఆదివాసులను విస్మరిస్తూ ఎన్నికలలో ఆదివాసుల ఓట్లను దండుకోవడం తప్ప ఆదివాసులకు సముచిత న్యాయం కల్పించడం లేదని ఆరోపించారు.వలసవచ్చిన లంబాడాలకు అన్ని పార్టీలు ఎందుకు సముచిత న్యాయం కల్పిస్తున్నారని ఆదివాసులకు అన్ని ప్రధాన పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. ఆదివాసీల ఓట్లు వేసుకోవడమెనా మీ యొక్క ఆలోచన విధానం మండల కేంద్రంలో ఉన్న అన్ని పార్టీల చోటమోటా నాయకులు ఆదివాసులకు సీటు కేటాయించక పోవడంలో ఎందుకు మాట్లాడడం లేదని విమర్శించారు.ఓట్ల కోసం అడ గడానికి వచ్చే నాయకులను గ్రామ పొలిమేర దగ్గరకు రానివ్వకుండా ఆదివాసులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.డీ నోటిఫైడ్ ట్రైబ్ గా ఉన్న వలస లంబాడీలకు అన్ని ప్రధాన పార్టీలు పెద్దపీట వేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో వలస లంబాడీలే ప్రధాన భూమిక పోషిస్తు అభివృద్ధి చెందుతున్నారని ఆదివాసులను కరేపాకువాలే తీసివేస్తున్నారని వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు. కొర్సా. నరసింహమూర్తి,వాసం. నాగరాజు దొర,మిచ్చా. సురేష్, సాయి కిరణ్,తెల్లం.సాయి సిద్ధార్థ దొర,కాటే బోయిన.సాయి,తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ళ కోసం పోరాడాను కాబట్టే అప్పట్లో నేను ఎంపి అయ్యాను




* కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు నీళ్ళ కష్టం ఏర్పడింది
* మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, మార్చి 7, (ప్రజాజ్యోతి): నీళ్ళ కోసం పోరాడాను కాబట్టే అప్పట్లో నేను ఎంపి అయ్యాను అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు నీళ్ళ కష్టం ఏర్పడింది అన్నారు. వారి నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతుంది అని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు ఎవరు ధైర్యం కోల్పోవద్దు అని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విజయం మనేదే అని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు గుట్టలను మన అధికారంలో కాపాడము కానీ, ఘన్పమ్మ రాగానే గుట్టలు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిస్తితి అధ్వానంగా ఉందని, ఆరు నెలలు కూడా అధికారంలో ఉండదని జోస్యం చెప్పారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసిన పలు అభివృద్ధి పనులను కార్యకర్తలకు మరోసారి గుర్తు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా నేతలు ఆక్టివ్ గా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తు కోసం బాధ్యతగా శ్రమించాలి

* చిలువేరు సమ్మయ్య గౌడ్,
* ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహకంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మర్చి 07(ప్రజాజ్యోతి ): కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్,షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, ఎంత కష్టమైనా దాన్ని ఇష్టపడి చదివినప్పుడే మనం అనుకున్న గమ్యాన్ని అలవోకగా చేరుకోవచ్చు అని అన్నారు. నాకు ఉన్నంతలో ఆ దేవుడిచ్చిన దానిలో కొంత సమాజంలో సేవ చేయడానికి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుటకు ప్రోత్సాహకంగా పరీక్షా సామాగ్రిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీటీసీ దుబాకుల వెంకన్న మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, సమ్మయ్య గౌడ్ మండల కేంద్రంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రతి నిరుపేద ఇంటికి చేరుతున్నాయని అలాంటి వ్యక్తికి మేము మా తరపున అన్ని విధాలా భవిష్యత్తులో ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి మా సహాయ సహకారాలు అందజేస్తూ చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు. మాజీ సర్పంచ్ మాచర్ల ప్రసాద్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు పేద విద్యార్థులను ఎన్నో విధాలుగా ఆదుకుంటున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు మరువలేనివని, మధ్యతరగతి కుటుంబానికి చెందిన సమ్మి గౌడ్ గొప్ప మనసుతో ఆయన చేస్తున్న సేవలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని, కోట్ల డబ్బు సంపాదించిన 100 రూపాయలు ఖర్చు పెట్టాలని ఈ రోజులలో సమ్మి గౌడ్ ఎంతోమందికి ప్రతి ఇంటికి చేరేలా తన సేవలో అందిస్తున్నారని ఈ విషయంలో తనని అభినందించడంలో అతిశయోక్తి లేదని అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్ కాలేరు యాదగిరి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫౌండేషన్ సేవలు ఎంతోమందికి ఆదర్శనీయంగా ఉన్నాయని, తనకు ఉన్న సంపదలో తను చేస్తున్న సహాయం మండల కేంద్రంలోని ప్రజలందరి నోట వినిపిస్తుండడం గమనార్హం అని అన్నారు ఇంత మంచిగా సేవలందిస్తున్న సమ్మయ్య గౌడ్ ప్రజలందరికీ ఆశీర్వాదాలు ఇంకా ఉన్నత స్థాయిని చేరుకొని నిండు నూరేళ్లు చల్లగా ఉంటూ ఇంకా వారి సేవలను నిరుపేదలకు అందేలా చూస్తారని కొనియాడారు. అదేవిధంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు సమాజం పట్ల మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ మాట్లాడుతూ రోజురోజుకీ సమాజంలో స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మార్కా యాకన్న,నల మాస శంకర్, రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,బి. అంజయ్య, డాక్టర్ వి గుణాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ వేతనాలను వేంటనే విడుదల చేయాలి

* ఏఐటీయూసీ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మర్చి 07(ప్రజాజ్యోతి : పెండింగ్ వేతనాలను వేంటనే విడుదల చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎం లు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు నర్ర శ్రావణ్, రెండో ఏఎన్ఎంయూనియన్ జిల్లా కార్యదర్శి డి జ్యోతి మరియు జిల్లా అధ్యక్షురాలు కే అశ్విని పాల్గొని మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ నందు పిహెచ్, యుపిహెచ్లలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్నారని వారికి కేవలం 27 వేలు రూపాయలు మాత్రమే ఉండగా అందులో పి.ఎఫ్ కటింగ్ పోగా 25 వేల రూపాయలు జీతం చేతికి వస్తుందని వారు 33 రకాల రికార్డులను నిర్వహించటంతో పాటు 33 యాప్ లను కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి టి.ఎ, డి.ఎ లు కూడా మంజూరు చేయడం లేదని కేవలం జీతాలపై మాత్రమే వారు ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. వీరికి రావాల్సిన 6 నెలల పిఆర్సిబకాయిలను ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేయలేదని, దానితో పాటు ఎవిడి అమౌంట్ బకాయిలను కూడా ఇవ్వలేదన్నారు. రావాల్సిన అలవెన్స్ ఆన్ ట్రేడ్ అలవెన్స్ శానిటేషన్ ఫండ్, యూనిఫాం అలవెన్స్ ఇంత వరకు చెల్లించలేదని అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబా భారంతో ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. కావున వెంటనే వీరికి కావాల్సిన 6 నెలల పిఆర్సి బకాయిలతో పాటు 3 నెలల జీతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల రాష్ట్ర కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం లు సుమలత, స్నేహలత, నసీమ, విజయ, ప్రేమలత, సునిత, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ రహిత సమాజం మన కల

* బ్రాండ్ ల పేరుతో నకిలీల జోరుపై అధికారులు స్పందించాలి
* వినియోగదారుల ఫోరం మానుకోట జిల్లా అధ్యక్షుడు సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 (ప్రజాజ్యోతి ): కల్తీ రహిత సమాజం మన కల అని వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మహ బూబాబాద్ టౌన్ లో జరుగుతున్న విపరీతమైన మోసాలు చి న్న పిల్లల పై వ్యాపారం ఐస్ క్రీమ్ ల కల్తీ పిల్లల పైహాస్పటల్లో డాక్టర్ల వ్యాపారాలు చేస్తూ వినియోగదారులపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపించారు.వినియోగదారులకు ఎలాంటి అనుమానం ఉన్న హెల్ప్ లైన్ కు ( 1800 42 500 33 3) సంప్రదించాలని కోరారు.భద్రత ప్రమాణాలు ఉత్పత్తులపై వేసిన సర్టిఫికేషన్ కలిగిన గుర్తులు వాటి వాడకం గమనించుకోవాలని సూచించారు. వినియోగదారులు కల్తిపై పోరాడాల్సిన అవసరం వున్నదని అన్నారు. ప్రతి వినియోగదారుడికి నిరంతరం అందుబాటులో ఉంటానని అన్నారు. ఎవరికీ సమస్య వాటిల్లీతే తన మొబైల్ నెంబర్ (8317 55 5232) ను ఫోన్ చేయ వచ్చని తెలిపారు. ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్ టెక్స్టైల్స్,కెమికల్స్, కిమి సంహారక,సిమెంట్ కాంక్రీట్, ఉత్పత్తులు ఆప్టికల్ సామాగ్రి, ఆటోమొబైల్ భాగాలు, ఆహార పానీయాలు వగైరా ఉత్పత్తులపై ( ఐ.ఎస్.ఐ) బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బి. ఐ. ఎస్. సర్టిఫికేషన్ గుర్తు చూసి కొనాలని సూచించారు. పండ్ల రసాలు, బాటిల్లు, క్యాన్లు, కూరగాయలు, పచ్చళ్ళు కొనేటప్పుడు వాటి పైన ఎఫ్ పిజిగుర్తులు, కూరగాయలు, నూనె, నెయ్యి,మిగడ, వెన్న, బెల్లం, వేరు శనగకాయ్లలు, పండ్లు, మసాలాలు ,పప్పులు, అటవీ ఉత్పత్తులు మీద ఆగ్ మార్క్గుర్తు సబ్బులు, డిటర్జెంట్లు,కాగితం,కొవ్వును కలిగిన నూనె, ప్యాకింగ్ వస్తువులు, పౌడర్, కోటింగ్ బ్యాటరీలు, ఆహార ఆడిటివ్ లు,వస్త్రాలు, అగ్నిమాపక పరికరాలు,చర్మ వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు కొనేటప్పుడు ఎకో మార్క్ (ఏకో లెబిలింగ్) మాంస్గం, భద్రపరచబడే సాసేజ్ మొదలైన ఉత్పత్తులపైఎం పి ఓ మార్క్ ఉన్ని వస్త్రాలు, దుస్తులు కొనేటప్పుడుఉన్ని మార్కు బంగారు ఆభరణాలు వెండి వస్తువులను కొనేటప్పుడు హాల్ మార్క్ హెచ్ఎసిసి పిగుర్తులు చూసి కొనుగోలు చేయాలనీ సూచించారు.ప్రతి మండలంలో వినియోగదారుల పోరం టీం పనిచేస్తుందని అన్నారు. కల్తీ లు లేకుండా వ్యాపారస్థులు జాగ్రత్త పడాలని అన్నారు.వినియోగదారుల క్షేమమే మీ వ్యాపారావృద్ధి అనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్,కొత్తగూడ మండల అధ్యక్షుడు బానోత్ రవీందర్ నాయక్,కార్యదర్శి పట్టాభి వెంకటేశ్వర్లు, గుగోలోత్ రమేష్ నాయక్,ధరవత్ సోమేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు - ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మార్చి 07 ప్రజా జ్యోతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే ఏ సమాజమైనా సంపూర్ణంగా పురోగమిస్తుందన్నారు.



మహిళలు సాధికారత సాధించడం కోసం యావత్ సమాజం అండగా నిలవాలని సూచించారు. మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని.. కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఇందిరా గాంధీ,



సోనియా గాంధీ, ప్రతిభా పాటిల్, మీరా కుమార్ లాంటి వాళ్ళను ప్రధాన మంత్రిగా, యూపీఏ చైర్ పర్సన్‌గా, రాష్ట్రపతిగా, లోక్ సభ స్పీకర్‌గా అనేక పదవులను ఇచ్చి దేశంలో ముందు వరుసలో నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయాలలో ప్రోత్సహించింది కాంగ్రెసేనన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి.. వారికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రోత్సాహకాలు అందించి ఆదుకున్న పార్టీ సైతం కాంగ్రెసేనని.. మహిళలు ఉద్యోగ, వ్యాపార, రాజకీయా రంగాలలో రాణించాలని వారు తెలిపారు.

## చైతన్యవంతమైన సమాజంలో మహిళలదే కీలక పాత్ర

- మహిళలు అబలలు కాదు సభలు అని నిరూపించుకోవాలి

కోదాడ టౌన్ మార్చి 7 ( ప్రజా జ్యోతి) చైతన్య వంత మైన సమాజ నిర్మాణం లో మహిళల దే కీలక పాత్ర అని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఉన్నత విద్యావంతులు కావాలని విద్య తోనే వికాసం కలుగుతుందన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని అప్పుడు కుటుంబం అభివృద్ధి చెందుతతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆధిపత్యం సాధించి మహిళలు అబలలు కాదు సబలలు



అని నిరూపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మహిళా పారిశుద్ధ్య కార్మికులు , ఆర్పీలు, మున్సిపల్ మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు కొల్లా.ప్రసన్న లక్ష్మి , తిపిరిశెట్టి. సుశీల, మేదర. లలిత, కట్టెబోయిన. జ్యోతి, కర్రి. శివ,బెజవాడ. శిరీష, కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక. జానకి మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.**

**జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత.**

చివ్వెంల మార్చి 07(ప్రజాజ్యోతి): చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారు.మహిళలకు సమాన గౌరవం కల్పించి పట్టించుకున్నప్పుడే ఆ సమాజం బాగుంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వాలు కూడా మహిళల ప్రగతికి పెద్దపీట వేస్తున్నారని మహిళల చదువు కోసం ఉద్యోగాల కోసం ప్రత్యేక అవకాశాలను కల్పిస్తున్నారని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకొని పురుష శక్తికి తామేమి తీసిపోమని చాటి చెబుతోంది శ్రీ శక్తి అన్ని తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని. కార్యేషు దాసి కరణేషు మంత్రి భోజ్యేషు మాతా శయనేషు రంభ అని చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో శ్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడే లేదని తెలియజేశారు.పలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హర్దిక్,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్,మహిళలు,ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

# బినామీల చేతుల్లో...రేషన్ షాపులు

**నేరుగా దళారులకు విక్రయిస్తున్న కొందరు డీలర్లు**

**అధికారుల నిర్లక్ష్యం ప్రజా పంపిణీవ్యవస్థ అస్తవ్యస్తం**

మిర్యాలగూడ,మార్చి 07, ( ప్రజా జ్యోతి ): పేదవాడి ఆకలి తీర్చేందుకు... ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి ఉచితంగా సరఫరా చేస్తున్న ప్రజా పంపిణీ బియ్యం...... పేదవాడి కడుపు నింపకపోగా.. దళారుల జేబులు నింపే అక్షయపాత్రలా మారింది.... పిడిఎస్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాటు అయిన డీలర్ల వ్యవస్థ అధికారుల పర్యవేక్షణ లేక అస్తవ్యస్తంగా మారింది.... ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా.... వారిపేరిట బినామీలు ఇంకా షాపులు కొనసాగిస్తుండగా.... డీలర్ అయిన యువతి వివాహం చేసుకొని అత్తవారి ఊరు వెళ్లి పోయినా ... ఇంకా ఆమె పేరిట బినామీ గా మరొకరు డీలర్ షాపు నడిపిస్తూనే ఉంటున్నారు ..... డీలర్ ప్రమాదవశాత్తు చనిపోయినా,ఆ స్థానం లో కొత్త వారిని ఏర్పాటు చేయకుండా .....అదేదో వారసత్వ సంపదలా వారి కుటుంబ సభ్యులకి డీలర్ షాప్ కట్టబెడతున్నారని, మహిళా సంఘాల అభివృద్ధి కోసం అధికారులు సంఘానికి డీలర్ షాప్ కేటాయించినా కానీ.... సంఘానికేమాత్రం సంబంధం లేని బినామీ లు డీలర్ షాపులు నడిపిస్తారని.....బినామీ లే కాబట్టి... ఇక అంతా తమ ఇష్టం అన్నట్లు పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి... అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు నియోజకవర్గ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి.. ఇటు రెవెన్యూ అధికారులు కానీ, అటు సివిల్ సప్లై అధికారులు కానీ మామూళ్ళ మత్తులో జోగుతూ.... పర్యవేక్షించకపోవడంతో అనేక ఏళ్లుగా ఈ వ్యవహారం కొనసాగుతూనే ఉంది.కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను కట్టుదిట్టం చేసేందుకు... బినామీ డీలర్ల పని పడతామంటూ దృష్టి సారించింది... కానీ క్షేత్రస్థాయిలో బినామీలతో కుమ్మక్కైన అధికారులు ఏమాత్రం వారికి ముకుతాడు వేస్తారో వేచిచుడాలి.....! మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు మండలాలలో బినామీ వ్యవస్థ యదేచ్ఛగా కొనసాగుతూనే ఉంది ముఖ్యంగా మాడుగుల పల్లి మండలంలో తోపుచర్ల, చర్లగూడెం, కుక్కడం గ్రామాలలో డీలర్లకు బదులు బినామీలు షాపులు నడుపుతున్నట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలలో సైతం కొన్ని



గ్రామాలలో బినామీలు రేషన్ షాపులు నడిపిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా మండలాల్లో కొందరు డీలర్లు కూడా రెండు షాపులు నడిపిస్తూ పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరి కొన్నిచోట్ల సంఘ బంధాలకు కేటాయించిన డీలర్ షాపును సంఘానికి సంబంధంలేని బినామీ వ్యక్తులు నడిపిస్తున్నట్లుగా ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. బియ్యాన్ని పంపిణీ చేసేందుకు డీలర్లు ఈపాస్ యంత్రాలలో వేలిముద్ర ఉంచి లాగిన్ కావాల్సి ఉంటుంది. అనారోగ్యం ఇతరత్రా సమస్యలు వచ్చినప్పుడు పంపిణీ సక్రమంగా చేసేందుకు కుటుంబ సభ్యులు నలుగురికి వేలిముద్రలు వేసి లాగిన్ అయ్యే అవకాశం గతంలో కల్పించబడింది. దానిని కొత్త సర్కారు ముగ్గురికే పరిమితం చేసింది పైగా డీలర్ భాగస్వామి పిల్లలకు మాత్రమే అవకాశం ఉండగా అనేక చోట్ల తండ్రులు, సోదరుల కి అధికారులు అవకాశం కల్పించడం లోని ఆంతర్యం ఏమిటో తెలియకుంది. దీనిని ఆసరా చేసుకుని బినామీలు వారి వేలి ముద్ర లతో లాగిన్ అయ్యి, వ్యవహారం చక్కబెట్టేస్తున్నారని సమాచారం. బినామీలు కనుక తమను అడిగే వారు ఎవరూ లేరన్న ధీమా తో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బినామీలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. అనేకమంది నిరుద్యోగులు ఉపాధి లేక అల్లాడిపోతున్నారని , బినామీల స్థానంలో రేషన్ షాపుల నిర్వహణ అర్హత గల నిరుద్యోగులకు అప్పగించాలని సర్వత్ర అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల వివరణ:- డీలర్ షాపుల్లో బినామీల వ్యవహారంపై సివిల్ సప్లై డిప్యూటీ తాహాసిల్దార్ జావీద్ ను వివరణ కోరగా షాపుల కేటాయింపు వ్యవహారం రెవిన్యూ తహసిల్దార్లు చూసుకుంటారని, తనది విజిలెన్స్ పాత్ర మాత్రమే నని తెలిపారు. మాడుగుల పల్లి తహసీల్దార్ పద్మను వివరణ కోరగా మండలం లో కుక్కడం గ్రామానికి చెందిన డీలర్ వ్యవహారం మాత్రమే తనదృష్టికి వచ్చిందని, మిగిలిన గ్రామాల్లో బినామీల వ్యవహారంపై విచారణ చేపడతామన్నారు. కాగా వివరణ కోరిన వెంటనే బినామీ డీలర్లకు సివిల్ సప్లై అధికారి సమాచారం ఇవ్వటం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో బినామీలకు అడ్డుకట్ట పడుతుందా అనేది ప్రశ్నార్థకం..

# ప్రజలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోం

**ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ ఉచితంగా చేయాలి...**

**ఆర్డీవోకు వినతి పత్రం అందజేత...**



దేవరకొండ మార్చి 08(ప్రజా జ్యోతి ): ప్రజల నుంచి ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి రాగానే మాట మార్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు.ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఎల్ఆర్ఎస్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు.అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలి డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని ఆయన ధ్వజమెత్తారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,తోటకురి పరమేష్,రమావత్ మోహన్ కృష్ణ,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,జర్పుల లోక్య నాయక్,ఎర్ర యాదగిరి,రమావత్ తూలిసిరాం,జయప్రకాష్ నారాయణ,ఇలియస్,నల్లగసు సత్యనారాయణ,వాడిత్య బాలు,బాబా,గుదేటి సత్యం,వెంకటయ్య, చారి,శంకర్ నాయక్,శ్రీను,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభం

**ఎన్ఆర్ఈజీఎస్ పది లక్షల నిధులతో సీసీ రోడ్ పనులు**

**ఆపదలో ఉన్న కార్యకర్తను ఆదుకునే ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే**

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి): మండలంలోని దామెర గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద పదిలక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు గురువారం స్థానిక మాజీ సర్పంచ్ దామెర యాదగిరి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్లు నిర్మాణం, లింకు రోడ్లు, మురికి కాలువలు పలు నిర్మాణం పనులతో దామెర గ్రామాన్ని మరింత




అభివృద్ధి దిశగా చేస్తామని ఎమ్మెల్యే మాట ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తను ఆదుకునే ఆపద్బాంధవుడు రాజగోపాల్ రెడ్డి అనీ,సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఉపసర్పంచ్ బచ్చనబోయిన పెద్దలు యాదవ్, వార్డు సభ్యులు కదారి పెద్దులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి యాదవ్, కాంగ్రెస్ నాయకులు గున్నబోయిన నాగార్జున యాదవ్ ,విద్యార్థి నాయకులు మండల యాదగిరి యాదవ్, కాంగ్రెస్ నాయకులు బలుసుల శ్రీనివాస్ యాదవ్, గాదగోని రాజయ్య, డి నరసింహ, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలి

**సీఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నందున కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా కార్మిక సమస్యల పరిష్కారానికి తగినంత శ్రద్ధ కనబరచడం లేదన్నారు. ఇప్పటికీ ఆశ అంగన్వాడీ గ్రామపంచాయతీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదని ఆర్టీసీ లాంటి సంస్థల్లో ఉద్యోగులు తీవ్ర నిరాశతో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కోటి 20 లక్షల మంది కార్మికులు ఉన్నారని వారికి కనీస వేతనాలు అమలు చేయడంలో గత



ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి కార్మిక వర్గం కరువు కాల్చి వాద పెట్టిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా షెడ్యూల్ పరిశ్రమల్లో వేతనాలు సవరిస్తూ కనీస వేతనాలకు అనుగుణంగా లేవని అతి తక్కువ వేతనాలు నిర్ణయించారని వీటిని సవరించి కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ఆశ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, కోరే లలిత, ఎదుళ్ళ సునీత, మరియమ్మ, ఈరమ్మ, సులోచన, పార్వతమ్మ, రవితేజ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలు జిల్లా అధికారి రమణి

భువనగిరి,మార్చ్ 7 (ప్రజాజ్యోతి) గురువారం నాడు జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో (మ్యాథ్స్ సెకండ్ ఇయర్ బాట్నీ,జూలోజీ,హిస్టరీ పరీక్షలు జరిగాయని యాదాద్రి భువనగిరి జిల్లా అధికారిని



సి,రమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం, 4909 విద్యార్థులకు గాను, 4689,మంది విద్యార్థులు హాజరు అయ్యారని,220 మంది విద్యార్థులు,ఆబ్సెంట్ అయ్యారని,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించ బడ్డాయని,ఆమె తెలిపారు.

## పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎస్ఎస్సి పరీక్ష పేపర్స్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 7 (ప్రజా జ్యోతి) 2024 ఎస్ఎస్సి పరీక్షలు కి తుంగతుర్తి మండలానికి సంబంధించిన సెట్ 1 క్యూస్షన్ పేపర్స్ తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కి గురువారం



చేరుకున్నాయి. తుంగతుర్తి మండల విద్యాధికారి బోయిని లింగయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు పర్యవేక్షణలో భగవాన్ సమక్షము లో పోలీసు స్టేషను లాకప్ రూమ్ లో బధ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ కస్టోడియన్ అశోక్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నాగారం,మార్చి 07, ప్రజా జ్యోతి. నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పస్తాల ,వర్ధమానుకోట ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాత్ర పోషించి పాటలు బోధించారు. జిల్లా అధికారులుగా రాజకీయ



నాయకులుగా వివిధ వేషధారణలో తమ పాత్రలను పోషించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాసం చక్రిధర్, వర్దేల్లి మల్లయ్య , ఉపాధ్యాయునిలు నిర్మల, అనిత, జయమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడ కు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ల రాక

మిర్యాలగూడ, మార్చి 07, ( ప్రజా జ్యోతి ): మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నేడు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు మిర్యాలగూడకు విచ్చేయనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )



గురువారం తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ లో నెలకొని యున్న శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పార్వతి పరమేశ్వరుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని కోరారు.

## గురుకులంలో టీజీటీ ఉద్యోగం సాధించిన సైదులుకు సన్మానం

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భర్తీ చేసిన గురుకుల పరీక్ష ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాదేపాక సైదులు కి డి.ఎస్.పి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ గురుకులంలో టీజీటీ సాధించిన సైదులు ఉన్నత స్థానంలోకి ఎదగాలని ధర్మ సమాజ్ పార్టీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గిరి మహారాజ్, మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్, మండల నాయకులు సురేష్ మహారాజ్, నరేందర్ మహారాజ్, గిరి, సందీప్ శివ, గణేష్, గిరి ప్రసాద్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ జన్మదిన వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :** బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ 46వ జన్మదిన వేడుకలను తాజా మాజీ సర్పంచ్ ఏకర్ పాషా ఘనంగా నిర్వహించారు. గురువారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామంలో గల భవిత దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షకిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేకులు కట్ చేసి విద్యార్థులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహనీయుడని, ఎమ్మెల్యే గా ఉండి నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉన్న మహా గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే షకీల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హైమద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పిట్ల భూమేష్, సొసైటీ డైరెక్టర్ బుడ్డోల సాయిలు, బిఆర్ఎస్ నాయకులు కురుమే సాయిలు, హైమద్, జాడి సాయిలు, రఫీ ఖాన్, సురేష్, నరేష్, గిరి, ఇమ్రాన్, రాజు, నర్సింలు, హనుమంతు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి





**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :** నేటి సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే, మహిళ యొక్క ప్రాముఖ్యత గుర్తించబడుతుందని జెడ్పిటిసి మేక విజయ అన్నారు. రెంజల్ మండల ప్రజా పరషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ నీ పురస్కరించుకొని మహిళ సాధాకరిత కార్యక్రమాన్ని సూపర్వైజర్ ప్రమీల రాణి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే మన యొక్క గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళలు రాజకీయ ఉద్యోగ రంగలతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాలన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు మహిళలు ఓ శక్తి ఎదగాలన్నారు. మహిళల సంరక్షణ కొరకు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు హెల్ప్ లైన్ లను మరియు చట్టాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటి యొక్క ప్రాముఖ్యతను కూడా మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గర్భవతులకు శ్రీమంత వేడుకను నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌసుద్దీన్, సూపర్డెంట్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, చిన్నారులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం పై విద్యార్థులకు పోటీలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :** ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పోటీలను నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చెన్నప్ప తెలిపారు. గురువారం ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మరియు క్విజ్ పోటీలను రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఓటు హక్కు వినియోగంపై దాని యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ఎన్నికల సమయంలో నాయకులను ఎన్నుకుని ఓటు హక్కు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, దేశ భవిష్యత్తును మార్చే ఘనత ఓటు హక్క ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు శ్రీనివాస్, సంతోష్, దామ్లా, జైనుల్, సురేష్, సుష్మ, జ్యోతి, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అధికారులను అడ్డుకున్న రైతులు

- నకిలీ పట్టాలతో బ్యాంకును మోసం చేసిన రైతు
- రెవెన్యూ అధికారులపై చర్యలు చేపట్టాలన్న రైతులు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :** రైతుల పంట పొలాలను బ్యాంక్ అధికారులు సర్వే చేపడతామని రావడంతో బ్యాంక్ అధికారులను రైతులు అడ్డుకున్నారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట గ్రామానికి చెందిన రైతులు రెంజల్ శివారులో గల భూములలో బ్యాంక్ అధికారులు సర్వే చేపడుతున్నామని నోటీసులు రైతులకు పంపారు. రైతుల పట్టా భూములలో బ్యాంక్ అధికారులు ఎందుకు సర్వే చేపడుతున్నారని బ్యాంక్ అధికారులను నిలదీశారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్ నిలదీయగా ఆయన మాట్లాడుతూ శివార్లలోని రెంజల్ రైతు ఒకరు బ్యాంకులో రుణాలు తీసుకున్నారని వాటిని చెల్లించమని నోటీసులు పంపిన, ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టును బ్యాంకు సంప్రదించగా ఆ భూమిని బ్యాంక్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని మేనేజర్ తెలిపారు. నకిలీ పట్టాలతో 2012- 2013 సంవత్సరంలో ఓ రైతు పట్టాలలో అక్రమంగా అధికారులను తప్పుదోవ పట్టించి పట్టాలను పొంది బ్యాంకులో రుణాలను పొందినట్లు అధికారులు రైతులకు తెలిపారు. సుమారు 23 మంది రైతుల చెందిన భూములు 50 నుంచి 60 సంవత్సరాల నుండి పట్టా ఉన్న, రైతులు కబ్జాలో ఉండి పంటలు సాగు చేస్తున్న వారికి తెలియకుండానే తమ పట్టాలలోని సర్వే నెంబర్లలో తప్పుడు నంబర్లను సృష్టించి, బ్యాంకులో రుణాలను తీసుకున్న వ్యక్తిని తీసుకురావాలని రైతులు అధికారులతో వాగివాదానికి దిగారు. తప్పుడు పట్టాలు సూచించిన రైతుకు ఎక్కడ కూడా గుంట భూమి కూడా లేదని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తప్పుడు పట్టాలను రైతు పేరిట సృష్టించినటువంటి రెవెన్యూ అధికారులను కూడా చట్టపరమైన బాధ్యులను చేసి రైతులకు న్యాయం చేయాలంటూ రైతులు కోరారు.

## పిట్లం లయన్స్ క్లబ్ తరఫున
## సేవలందించిన వారికి ఉత్తమ అవార్డులు అందజేత

**పిట్లం మార్చ్ 7 ప్రజా జ్యోతి** పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గాను వివిధ విభాగాలలో మొత్తం 12 అవార్డులు కైవసం చేసుకోవడం జరిగింది.గురువారం రీజియన్ లోని మొత్తం 11 క్లబ్బులలో ఉత్తమ సేవల%శీ%దించినందుకు గాను ఉత్తమ క్లబ్ అవార్డు వ్యక్తిగత విభాగంలో ఉత్తమ అధ్యక్షులు లయన్ కిషన్,ఉత్తమ కోశాధికారి లయన్ కాశిరెడ్డి,ఉత్తమ జిల్లా చైర్మన్లు గా లయన్ మర్గల వేణు, లయన్ రాజేంద్రప్రసాద్ అవార్డులు అందుకోవడం జరిగింది.వట్ పల్లి లో జరిగిన రీజియన్ కాన్ఫరెన్స్ లో 2023-24 సంవత్సరానికి గాను ఈ సంవత్సరం సేవ కార్యక్రమాలకు ఆర్థికంగా సహకారం అందించిన సభ్యులందరికి అధ్యక్షులు లయన్ కిషన్ కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కిషన్, కోశాధికారి కాశిరెడ్డి, సభ్యులు వేణు, లక్ష్మీనారాయణ, కొంత%శీ% రాజకుమార్, ధన్నారపు సంతోష్ పాల్గొన్నారు.



## సేవాలాల్ దీక్షలు.. తండాల్లో ఆధ్యాత్మిక సందడి..!

- నేటి నుంచి తండాల్లో సేవాలాల్ దీక్షలు ప్రారంభం
- శివరాత్రి నుంచి శ్రీరామనవమి 41 రోజుల పాటు కొనసాగింపు
- దీక్షపై ఆసక్తి చూపుతున్న యువత - గిరిజనుల్లో పెరిగిన భక్తిభావం











**ఎల్లారెడ్డి మార్చి - 7(ప్రజా జ్యోతి)** గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ దీక్షలతో గిరిజన తండాల్లో భక్తిభావం ప్రకాశిస్తోంది. ప్రతి ఏటా మహాశివరాత్రి నుంచి శ్రీరామనవమి వరకు 41 రోజుల పాటు గిరిజనులు సేవాలాల్ దీక్ష స్వీకరిస్తారు. రాష్ట్రంలోని మొదటగా 1979 ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మాండలం కొత్తపల్లిలో దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో దీక్ష మొదలైంది. దీక్ష సమయంలో తండాలలో ఆధ్యాత్మిక వెల్లివిరుస్తుంది. సేవాలాల్ భక్తులతో పాటు కుటుంబ సభ్యులు నిష్ఠగా ఉంటారు. చిన్న పెద్ద బేధం లేకుండా అంత సమానంగా భావిస్తారు. సేవాలాల్ భక్తులు ప్రతి రోజు ఒకే పూట భోజనం మాత్రమే చేస్తారు. రోజంతా సేవాలాల్ ధ్యానంలో ఉంటారు. పండ్లు, పాలహారాలు మాత్రమే తీసుకుంటారు. మధ్యాహ్నం తరువాత ఒకే చోట భక్తులు ప్రత్యేక పూజలు చేసి భోజనం చేస్తారు. ఇంట్లో ఒకరు దీక్ష స్వీకరించిన కుటుంబ సభ్యులు మొత్తం మద్యం,మాంసాహారని దూరంగా ఉంటారు.

**సేవాలాల్ నామస్మరణలలో తాండలు..**

కామారెడ్డి జిల్లాలో ప్రతి ఏటా సేవాలాల్ భక్తుల సంఖ్య పెరుగుతోంది. భక్తులు తమ విలును బట్టి 41, 21, 11 రోజుల పాటు మాలధారణ చేస్తారు. లింగ బేధం లేకుండా దీక్షలు ఎవరైనా వేసుకుంటారు. బంజారాలు నివశిస్తున్న తాండలు సేవాలాల్ నామంతో మార్మోగుతాయి. కొత్తపల్లిలో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక భవనలు దీక్షలు నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రలలోను కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర యవతమ్మాల్ జిల్లా పొరాదేవిలోని వర ప్రదాయినిగా విరాజిల్లుతున్న జగదాంబదేవి సమక్షంలో శ్రీరామనవమి రోజున పౌరాఘడ్ లో జగదాంబ మత, సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసి దీక్ష విరమణ చేస్తారు.

**ఇది నేపథ్యం..**

దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ 1978లోని కెరమెరి మండలంలోని శంకర్ లొద్దిలో మహా తపస్సు చేశాడు. 1979 జనవరి11న పౌరాఘడ్ పీఠాధిపతి రామారావు మహారాజ్ విరమింపచేశాడు. నాటి నుంచి ప్రతి ఏటా జనవరి11న గురు కృప దినోత్సవంగా నిర్వహిస్తారు. అదే ఏడాది శివరాత్రి నుంచి సేవాలాల్ దీక్ష ప్రారంభమైంది. గిరిజనులను చెడు మార్గాలను దూరం చేస్తూ ఏకతాటిపైకి తీసుకురావాడానికి వివిధ రాష్ట్రాలలో తిరిగి ఆధ్యాత్మిక చైతన్యం కలిగించారు.

**యువత ముందుండాలి..**

ప్రవర్తన కోసమే యువత సేవాలాల్ దీక్షలు స్వీకరించాలి. దీని వల్ల సంస్కృతి, సంప్రదాయాలను ముందు తారలకు అందించినవల్లవుతాం. జాతి ఏకథ కోసం,చైతన్యం కోసం లంబాడీలు దీక్షలు చేసుకోవాలి. ముఖ్యంగా యువత ముందుండాలి.

**సభావత్ సంగ్రామ్ నాయక్ ఎల్లారెడ్డిఊ**
**ఐదేళ్లగా దీక్ష స్వీకరణ**

నేను ఐదేళ్ల నుంచి సేవాలాల్ దీక్ష స్వీకరిస్తున్నా. దీక్ష స్వీకరిస్తున్నపట్టి నుంచి అంత మంచే జరుగుతుంది. కష్టాల్లో ఉన్న నేను నాకుటుంబం హాయిగా జీవిస్తున్నాం. యువత ఆధ్యాత్మిక భావనల వైపు మారేలా కృషి చేస్తున్నాం. దీక్షకు యువత ముందుకు రావాలి, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలి.

(అజ్మీరా నగేష్) 19 ఏళ్ల నుంచి సేవాలాల్ దీక్ష స్వీకరిస్తున్న నేను 19 ఏళ్ల నుంచి సేవాలాల్ దీక్ష స్విఅరిస్తున్నాను. ప్రతి సంవత్సరం 41 రోజుల పాటు భక్తి భావంలోనే ఉంటాను. దీక్ష తీసుకున్నప్పటి నుంచి మా కుటుంబంలో అంత మంచిగానే జరుగుతుంది. దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ చూపిన బాటలోనే నడుస్తాం. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుంటే బాగుంటుంది.

## అనీమియా వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు మహిళలకు రక్తం అందజేత

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వనజ (42),పోశవ్వ లు అనీమియాతో వ్యాధితో బాధపడుతూ ఉండడంతో వారికి కావలసిన ఏబి పాజిటివ్,ఏ పాజిటివ్ రక్తాన్ని ఆరేపల్లి గ్రామానికి చెందిన బోయ బాలరాజు సహకారంతో సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని రక్త దాతలు ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందించినప్పుడే ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చునని రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐ.వి.ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి సిబ్బంది నూర్ సింగ్,జీవన్ లు పాల్గొనడం జరిగింది.

## మగ్గం వర్క్ శిక్షణ తీసుకుంటున్న మహిళలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** మీ రుణం తీర్చుకోలేనిదని సోనియాశంకర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సోనియా శంకరును ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మగ్గం వర్క్ శిక్షణ తీసుకుంటున్న మహిళలు శాలువా కప్పి, పూల బోకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ వద్ద ఎలాంటి శిక్షణ ఫీజు తీసుకోకుండా ఉచితంగా ఎంత ఓర్పుతో తమకు మగ్గం వర్క్ శిక్షణ, టైలరింగ్ శిక్షణ ఇస్తున్న నేర్పుతున్న సోనియాను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. గత 27 సంవత్సరాలుగా ఎంతోమందిని సోనియా శంకర్ ఫౌండేషన్ లో టైలరింగ్ మగ్గం వర్క్ శిక్షణ తీసుకొని తమ ఇంటి వద్ద బట్టలు కొడుతూ మగ్గం వర్క్ చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, తమ కుటుంబానికి ఆర్థికంగా తమ వంతు సహకారం చేసుకుంటున్నమన్నారు. సోనియా గొప్ప మానవతావాది అని, ఈ శిక్షణలో ఇవ్వడమే కాకుండా చలికాలంలో పేదలకు, వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తూ ఆమె తమ దయార్ధ హృదయాన్ని చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ప్రణీత, ఆర్ అంజలి, ఏ తరుణి, ఏ శృతి, జి సౌమ్య, ఆర్ భవ్య, ఎం పూజ, ఎం రమ్య, డి సుకన్య, డి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 07 :** మహాశివుడికి ఎంతో ఇష్టమైన మహాశివరాత్రి నేడు ఉండడంతో మండలంలోని శివాలయాలను సుందరంగా, విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేపట్టారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలను చేపడుతూ, జాగరణ చేసేందుకు ఆలయాల వద్ద ఏర్పాట్లను చేపట్టారు. పరమేశ్వరుడికి మాఘమాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భవ జరగడంతో శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తారు. ఉపవాస దీక్షను పురస్కరించుకొని తర్వాత మరుసటి రోజు ఆలయాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు.

## ముస్తాబు అయిన ఆలయాలు



**రుద్రూర్, మార్చ్ 7 (ప్రజా జ్యోతి ) :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని ఆలయాల ముస్తాబు అయ్యాయి. గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం, శ్రీ భక్త మార్కండేయ ఆలయం తదితర శివాలయాలను రంగురంగుల వీధి దీపాలతో తీర్చిదిద్దారు. శుక్రవారం శివాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు కొనసాగనున్నాయి. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 7.** గురువారం మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కామాటి పెంటయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు విషయం ఫోన్ ద్వారా తెలుసుకున్న ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బాధిత కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త అరవింద్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కామాటి మల్లేష్ గ్రామస్తులు కామాటి పెద్ద బాలయ్య శ్రీనివాస్ గౌడ్ పోతరాజు శ్రీనివాస్ కామాటి చిన్న బాలయ్య కామాటి స్వామి దోమకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు మధ్యాహ్నం రాక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు
- ఇకనైనా లింగంపేట్- గాంధారికి ఆర్టీసీ బస్సు మూడు ట్రిప్పులు నడిచేనా?



**నాగిరెడ్డిపేట(లింగంపేట) మార్చి 07(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ లింగంపేట్ నుండి గాంధారి కి ఆర్టీసీ బస్సు మధ్యాహ్నం రాకపోవడంతో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఉదయం సాయంత్రం రావడంతో పాటు మధ్యాహ్నం కూడా ఆర్టీసీ బస్సు తిరగాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈనెల 15 నుంచి పాఠశాలలకు ఒంటి పూట బడి చాలావుతాయి కాబట్టి ఆర్టీసీ అధికారులు దృష్టిలో ఉంచుకొని ఉదయం మధ్యాహ్నం సాయంత్రం లింగంపేట్ నుండి గాంధారికి ఆర్టీసీ బస్సు నడిపే విధంగా ఆర్టీసీ అధికారులు చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు లింగంపేట్ నుండి నల్లమడుగు రామలక్ష్మణపల్లి బ్రాహ్మణపల్లి గుర్జల్ తాండ గుర్జల్ వివిధ గ్రామాలకు వందలాదిమంది ప్రయాణికులు ప్రయాణిస్తారు కానీ ఆర్టీసీ బస్సు లింగంపేట్ గాంధారి కి ఉదయం సాయంత్రం తిరగడంతో పాటు మధ్యాహ్నం లింగంపేట్ నుండి గాంధారి కి ఆర్టీసీ బస్సు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరుతున్న ప్రయాణికులు మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో పాటు ప్రయాణికులకు లింగంపేట్ గాంధారి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు ఇకనైనా ఆర్టీసీ డిఎం స్పందించి ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు లింగంపేట్ గాంధారికి నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు ఏదైనా అత్యవసర సమయంలో లింగంపేట్ గాంధారికి వెళ్లాలంటే నడుచుకుంటూ వెళ్తూ ఉంటారు ఇకనైనా ఆర్టీసీ డిఎం స్పందించి లింగంపేట్ గాంధారి మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# ప్రక్కదారి పడుతున్న ప్రభుత్వ బియ్యం

- వెలుముద్ర పెట్టి సొమ్ము చేసుకుంటున్నా డీలర్లు.
- పౌరా సరఫరాల అధికారుల నిర్లక్ష్యంతో పేదలకు బియ్యం కరువు



**మనోహరాబాద్,మార్చ్ 07 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలో పౌరసరఫరాల అధికారుల నిర్లక్ష్యం వలన నిత్యం నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. వేలిముద్రను సొమ్ము చేసుకుంటూ డీలర్లు దళారితనంతో ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించకుండా వత్తాసు పలకడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మధ్యనే తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద 221 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడిన విషయం మరొక ముందే మనోహరాబాద్ మండలంలో కేంద్రంలో రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ట్రాలీ వాహనంలో రేషన్ బియ్యం తరలిస్తున్న దృశ్యం మీడియా కెమెరాకి చిక్కింది. స్థానికుల సమాచారం మేరకు ప్రతిరోజు రాత్రి వెళ్ళల్లో రేషన్ బియ్యం లోడుతో వెళ్తున్న బండి తిరిగి తెల్లారి ఖాళీగా వచ్చి అదే షాప్ దగ్గర ఉంటుందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వలస కూలీలను అల్సుగా చేసుకున్న రేషన్ డీలర్లు ఒక కిలో బియ్యం 28 రూపాయల నుండి 30 రూపాయల వరకు అర్ధరాత్రి వేళల్లో అమ్ముకుంటూ వారి కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నిత్యం జరిగే ప్రక్రియ రేషన్ బియ్యం దొంగచాటుగా వలస కార్మికులకు,బియ్యం దందా చేసే ధలరులకు అధిక మొత్తంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పౌరా సరఫరాలశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఇచ్చిన గడువులోపు తీసుకోకపోతే రేషన్ బియ్యం వాపస్..

**ప్రతి గ్రామంలో డీలర్ల హెచ్చరిక**

ప్రతి గ్రామంలో ఇచ్చిన గడువులో రేషన్ బియ్యం తీసుకోకపోతే వెనక్కి పంపిస్తామని డీలర్లు గ్రామస్తులను హెచ్చరిస్తున్నారు. అందుబాటులో లేకుండా ఉన్న ప్రజలు ఈ విషయంపై ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో ఉన్నారు. కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు తీసుకునే అవకాశం లేకుండా వేలిముద్ర పెడితేనే రేషన్ బియ్యం ఇస్తాం అనే ఆచారంతో భారీ ఎత్తున డీలర్లకి రేషన్ బియ్యం మిగులుతుండగా వృద్ధుల వేలిముద్రలు గ్రామానికి చెందిన రేషన్ డీలర్లకు అనుమతి ఉంటుంది దీంతో రేషన్ బియ్యం తీసుకొని వృద్ధుల స్థానంలో రేషన్ డీలర్ వేలిముద్ర వేసి వృత్తురాలికి సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఇదిలా ఉండగా రేషన్ దుకాణం లో కిరాణా సామగ్రి అమ్మకానికి పెట్టి వచ్చిన ప్రజలలో చిల్లర విషయంలో ఏదో ఒక వంకతో మభ్యపెడుతూ బియ్యం కొనుగోలు చేయంగా మిగిలిన డబ్బులు ఇవ్వకుండా కిరాణా సామాన్లు తీసుకోవాల్సిందిగా లేదంటే చిల్లర తీసుకొని రావాల్సిందిగా తిరిగి వెనక్కి పంపిస్తున్నారు.రేషన్ డీలర్లు ఈ విదంగా దందాలు నడిపిస్తున్నారు. ఈ విషయమై పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

**తహసీల్దార్ వివరణ...**

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే దళారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం మండలంలో రేషన్ డీలర్లు అయినా దళారి వ్యాపారులైన రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు మా దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. మనోహరాబాద్, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.

## జీర్లపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవం



**ఝరాసంగం, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జీర్లపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఝరాసంగం మండల ఎంపీడీవో సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో సుధాకర్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ, మహిళ లేనిది ప్రపంచ మనుగడ అసాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సముదాయ మహిళా ఉపాధ్యాయు లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులకు వివిధ రకముల ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సుపరిండెంట్ పోల మారుతి విఠోబ, ఏపిఓ రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యాయులు పాండు రంగారెడ్డి విజయలక్ష్మి, బాగయ్య, జగదీష్, మమత, అమృత భాయ్, అనిత, రజిత, మానస రాజ్, సుష్మిత పాల్గొన్నారు.

## నిరు పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరు గ్యారెంటిల అమలుతో ప్రజలు సంతోషం
- కాంగ్రెస్ నాయకుడు నూకల రాము యాదవ్
- ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



**మనోహరబాద్,మార్చి 07 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదలకు అండగా నిలుస్తుందని ఆరు గ్యారెంటిలు అమలు పరుస్తు ప్రజల్లో మన్నన పొందుతుందని కాంగ్రెస్ నాయకుడు నూకల రాము యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన గురువారం, మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ అవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అండతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాస్, మన్నే నర్సింగ్ రావు, బద్రి నాగరాజు, సందీప్ గౌడ్,ఏ రాజు,కే ఆంజనేయులు,శివశంకర్,బాను యాదవ్,మన్నే చిన్న ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

- మండలం అధ్యక్షులు బి ఓంకార్ యాదవ్



**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** గురువారం స్థానిక న్యాల్ కల్ మండలంలోని సాయిబాబా మందిర ములో నిర్వహించుకున్న భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రం ఇంచార్జ్ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాల్ కల్ మండలం అధ్యక్షులు బి ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని గ్రామంలో భూతుల నాయకులకు నియమించు కోవాలి. మన పార్లమెంట్ గెలుపు కొరకు పని చేయాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, కాశినాథ్ పాటిల్, రాహుల్ పాలింకార్, శ్రీకాంత్, ముదిరాజ్ రాము, బస్వారాజ్ గుమ్మా గోపాల్, వాసు, దినేష్, సచిన్ నాగశెట్టి, శివకుమార్, సంగమేష్, మహెష్, నర్సింహా యాదవ్, జగదీష్, రాజ్ తదితరులు ఉన్నారు.

## మహాత్మాజ్యోతిబా పులే విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజక వర్గ పరిధిలోని మహాత్మాజ్యోతిబాపులే దిగ్వాల్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి బి. అజయ్ ఫిబ్రవరి 17,18,19 తేదీలలో నల్గొండ జిల్లా సూర్యాపేట లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అజయ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు అభినందించారు. విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకు కృషి చేసిన ఈరయ్య కు బి.అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అజయ్ మాట్లాడుతూ నన్ను ఉన్నత స్థాయి పోటీల ఎంపికకు సహకరించిన పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థు లను ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు విద్యుత్ తో పాటు మంచి క్రీడల్లో ప్రోత్సాహాన్ని ఇస్తూ ఇక ముందు ముందు మనోధార్యాన్ని కల్పిస్తూ ప్రోత్సహిస్తారని పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు.

## పాతూర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం

**మర్కూక్ మార్చి 07(ప్రజాజ్యోతి )** పాతూరు గ్రామంలో 5 లక్షల ఎన్. ఆర్.ఇ.జి.ఇ ఎస్ నిధులతో కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో. తాజా మాజీ సర్పంచులు ఉప్పరి అరుణ నర్సింలు, పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి ,మరియు మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తండా కనకయ్యగౌడ్ ఉపాధ్యక్షులు యాదగిరి మండల యూత్ అధ్యక్షులు జి .నర్సింలు గ్రామ శాఖ అధ్యక్షులు బి .నర్సింలు, వార్డు మెంబర్స్ అంజి యాదవ్ నర్సింలు, యూత్ మెంబర్స్. వేణు గౌడ్, శేఖర్,బి కృష్ణ,మధు, రాజు గ్రామ పెద్దలు ఎమ్ .నర్సింలు,సి హెచ్ .కనకయ్య ఎమ్ నర్సింలు,లింగం పాల్గొనడం జరిగింది.

## సదాశివ పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన



**కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చి7:** విద్యార్థులే దేశానికి పునాదులని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ రాజ్ డిప్యూటీ డి ఈ అమరేశ్వర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సదాశివ పల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరేశ్వర్ విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతూ పాఠశాలలలో నిర్వహించే స్వయం పాలన ద్వారా విద్యార్థులకు కొత్త ఉత్తేజం తోపాటు బాధ్యతలు తెలుస్తాయన్నారు. విద్యార్థులు చక్కగా చదివితాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు.ఈ స్వయం పాలనలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలుగా నిహారిక, ఎం ఈ ఓ గా వెంకటేష్, ఉపాధ్యాయులుగా మనోజ్ ,వికాస్ ,చరణ్ తేజ భానుప్రియ,సాయి కీర్తన, దీపిక ,సాయి గణేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అతిథుల కు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాండ్ర నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ బోయిని వీరయ్య ,పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, కొడిపల్లి మాజీ సర్పంచ్ శివాంజనేయులు,పెద్దలు బోయిని జనార్దన్, అమర్ సింగ్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గోవిందపల్లి శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెట్టు రాములు శర్మ, ఉపాధ్యాయ బృందం యాదగిరి, లావణ్య, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జిల్లా ఎస్పీ బాలస్వామి
- మహిళల సంక్షేమమే ధ్యేయంగా నూతన ప్రభుత్వ చట్టాలు
- జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు
- స్వశక్తితోనే మహిళా సాధికారిత
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి పేర్కొన్నారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతరిక్షంలోకి వెళ్ళిన సునీత విలియమ్స్ లాంటి వారితో స్ఫూర్తి పొందాలన్నారు. అంతకుముందు జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం అనేక నూతన చట్టాలను అమలు చేస్తుందని, మహిళా సంఘ సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పించి ప్రభుత్వాలు మహిళల సంరక్షణకు పాటుపడుతున్నాయన్నారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ.. మహిళలు స్వశక్తితోనే మహిళా సాధికారత సాధించగలరని పేర్కొన్నారు. సమాజ అవసరాలకనుగుణంగా సంపూర్ణ నిర్మాణాత్మక శక్తిగా ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికరిత సాధ్యమవుతుందన్నారు. గొప్ప గొప్ప మహిళా చరిత్రకారులతో స్ఫూర్తి పొంది ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా మహిళా అధికారులను ఉద్యోగులను శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహకార అధికారి కరుణ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, మెప్మా పీడీ ఇందిరా, జిల్లా గ్రామీణ అభివృద్ధి ఉపాధికారి, సిడిపిఓ స్వరూప, టిఎన్జీవో జిల్లా సహా అధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజలుద్దీన్, లీల, సంయుక్త కార్యదర్శులు చిరంజీవాచార్యులు, శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియా, శ్రీదేవి మెదక్ యూనిట్ అధ్యక్షులు రామా గౌడ్, ఏడుపాయల వనదుర్గా యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, మెప్మా సునీత, జిల్లాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని విజయవంతం చేయాలి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట లో ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ. ఈనెల 15వ తేదీన బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులను దిశా నిర్దేశం చేశారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనారిటీలను చట్టసభల్లో కూర్చోబెట్టి దేశానికే గుండెకాయ అయినా ఉత్తరప్రదేశ్లో మాయావతి ని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరామ్ ది అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక న్యాయం కోసం, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, బహుజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వీరుడు అని ఈ సందర్భంగా వారు కొని ఆడారు. బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాము జయంతిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రోమాల బాబు, సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ బాకూరి అశోక్, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్, నంగునూరు మండల అధ్యక్షుడు ఖాతా మహేష్, రూరల్ మండలాధ్యక్షుడు కర్రే హరికిరణ్, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్, నారాయణరావుపేట మండల అధ్యక్షుడు బండారి శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగలను పట్టుకున్న కుకునూరు పల్లి పోలీసులు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/ కుకునూరు పల్లి :** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న అంతర్ జిల్లా దొంగలను సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు. ఒకే నెలలో రెండు ముఠాలను పట్టుకున్న ఎస్ ఐ శ్రీనివాస్, సిబ్బందిని తొగుట సీఐ లతీఫ్ అభినందించారు. గురువారం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొగుట సీఐ మాట్లాడుతూ కొండపాక మండలం విశ్వనాథ్ పల్లి - రవీంద్ర నగర్ అడ్డు రోడ్డు వద్ద కుకునూరు పల్లి ఎస్ ఐ శ్రీనివాస్ ఉదయం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వడ్ల బస్తాలతో వెళ్తున్న బొలెరో ఆపి తనిఖీ చేయగా వారిపై అనుమానం వచ్చినట్లు తెలిపారు. వాహనం లో పోతుల సుధాకర్, సున్నపు దేవేందర్, సాగాని నవీన్ లు లింగరాజు పల్లి గ్రామస్తులుగా గుర్తించి విచారించగా వారు పలు దొంగతనాలకు పాల్పడ్డట్లు తెలిపారన్నారు. వారి వద్ద నుండి లక్ష నలబై వేల రూపాయల నగదు, ఒక బొలెరో వాహనం, ఒక ట్రాక్టర్ ట్రాలీ లను పద్దెనిమిది ధాన్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డబ్బుల కోసం రైతుల కల్లాల వద్ద నుండి వీరు ధాన్యం బస్తాలు దొంగలించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారని మీడియా కు వివరించారు. నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ కి అప్పగించినట్లు తెలిపారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా నియోజక వర్గ కోహిర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్ నందు ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ఎన్ అశ్విని, బిలలిత, బి.విజయలక్ష్మి, కే భార్గవి, ఎం కల్పన, ఎం.జి.మమత, బి.జీ.విజయలక్ష్మి, ఎం.గుణవతి, ఉమాదేవి ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మర్కూక్ ఎస్ ఐ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ మార్చి 07(ప్రజాజ్యోతి)** నూతనంగా మార్కుక్ s i గా బాధ్యతలు చేపట్టిన మధుకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ మోర్సు శ్రీనివాస్ రెడ్డి కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు.

## అతినారం వీణను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని దనూర గ్రామానికి చెందిన అతినారం వీణ గురుకుల ఫలితాలలో డిగ్రీ లెక్చరర్ (కామర్స్) గా ఎన్నికయ్యారు. వీణ డిగ్రీ లెక్చరర్ గా అపాయింట్మెంట్ తీసుకున్న సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు ,పెద్దలు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఆమెకు యువకులు మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో యువకులు ఎల్లంపల్లి రాజు, వాసు, శ్రీనివాస్, సిద్దు, మల్లేశం, బిక్షపతి, ప్రసాద్, రమేష్ , వెంకటేశం, దత్తు, అశోక్, పండు, గౌతమ్, సన్ని, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** కేసీఆర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల రంగయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలుగా కుమారి అర్చన, ఎంఈవోగా శ్రీహిత్, డీఈవోగా సతీష్, ఎంఎన్వోగా బిలాల్, అడిషనల్ కలెక్టర్ గా వర్షిత్, ఉపాధ్యాయలుగా గాయత్రి, స్రవంతి, అర్చన, సంగీత, పర్నిత, సమీరా, అభినయ, అస్విత, నిఖిత, వెన్నెల, మరియం, సుస్వేతాశ్రీ, సాయిరాం యశ్వంత్, మహేశ్, నితిన్, మారుతి, అభిరించారి, శ్రీహిత్, బిలాలుద్దీన్, రేషాన్, మీరారెషాన్, అద్నాన్, అయాన్ బాబా, సూపియన్, అల్తాఫ్, అలాగే అటెండర్ గా మధు బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ కుమార్, జె. ఎల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో మర్యాద పూర్వకంగా కలిసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యులు



పరిగి, మార్చి 07: (ప్రజా జ్యోతి) వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కుల్కచర్ల మండల అధ్యక్షుడు చంద్రయ్య ఆధ్వర్యంలో పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ శివాలయ ప్రహరీ నిర్మాణానికి నిధులు విడుదలకు, అదే విధంగా ఆలయం ఎదురుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వరకు సిసి రోడ్డును కూడా వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగడి శివరాజ్, అర్. రవిచందర్, బద్రిగారి చంద్ర శేఖర్ గుండుమళ్ళ రాజేశ్వర్, సుంకరి వినోద్ కుమార్, సంగప్ప, వీరేశ్, ఎంపిటిసి సిహెచ్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంటు ఎన్నికలలో సత్తా చాటుదాం

- కోడంగల్ సమీపంలో మెడికల్ కళాశాల ఏర్పాటు
- త్వరలోనే ఈఎస్ఐ హాస్పిటల్ - విద్యాభివృద్ధి కోసం మరిన్ని గురుకులు
- ఆధాని అంబానీల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం
- పేదల కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కాంగ్రెస్ కుంది
- సెక్యులరిజం గల దేశం మనది- స్థానిక సంస్థల నుండి పార్లమెంటు వరకు కాంగ్రెస్ గెలవాలి
- అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు - జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి
- పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి - తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి







తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి :- రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం రోజు కందనెల్లి గ్రామ సమీపంలోని జిపిఆర్ గార్డెన్ లో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్యక్షతన తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే కోడంగల్ సమీపంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కానుందని చెప్పారు. అలాగే తాండూర్ ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్, విద్యాభివృద్ధి కోసం మరిన్ని గురుకులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం ఆధాని అంబానీల లబ్ధి కోసమే పనిచేస్తుందన్నారు . పేదల కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కాంగ్రెస్ కుందన్నారు. సెక్యులరిజం గల దేశం మనది అందులో కులమతాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. అంతే గాకుండా స్థానిక సంస్థల నుండి పార్లమెంటు వరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అన్ని పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ నెల 11 నుంచి అమలులోకి రానున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విషయం సాధించిన విధంగానే రనున పార్లమెంట్ ఎన్నికలలో 14 స్థానాలు గెలుచుకొని అదే స్థాయిలో దేశంలోని మోడీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గత మూడు పర్యాయాలుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా సేవలందించిన సునీత రెడ్డి రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ళ పార్లమెంట్ నుంచి అభ్యర్థిగా బరిలో ఉంటారన్నారు. ఈ సమావేశంలో రఘువీరారెడ్డి ధారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, తాటికొండ స్వప్న, డిసిసిబి డైరెక్టర్ రవి గౌడ్, కౌన్సిలర్లు నీరజ రెడ్డి, రత్నమాల, మమత, మధుబాల,ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పట్లోళ్ళ బాలరెడ్డి,పట్లోళ్ళ నర్సింలు, అజయ్ ప్రసాద్, రాములు నాయక్, గుర్రంపల్లి రాందాస్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన ఒబెదుల్లా కొత్వాల్

- బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్



కొత్తూరు మార్చి 07 (ప్రజా జ్యోతి) తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఒబెదుల్లా కొత్వాల్ ని బొకే అందజేసి శాలువాతో మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒబేదుల్లా కొత్వాల్ లాంటి నిఖార్సైన నాయకుడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయం అని మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్ అన్నారు.

## మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ రెడ్డి

- నవీన్ రెడ్డి పేరును ఫైనల్ చేసిన బీఆర్ఎస్ అధిష్టానం

కొత్తూరు మార్చి 07 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి పేరును బీఆర్ఎస్ అధిష్టానం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేయబోతుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం. ఇటీవల కాలంలో కేటీఆర్ సమక్షంలో షాద్ నగర్ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీలో చేరిన ఈ యువ నాయకుడు నవీన్ రెడ్డి పేరు మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరు పరిశీలనకు రావడం విశేషం. నాగర్ కుంట నవీన్ రెడ్డి ఈ ప్రాంతంలో సంచల నాయకుడిగా పేరు ఉంది. ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మద్దతుగా నిలిచారు. యువత ఎక్కువ ఫాలోయింగ్ ఉండే నాయకుడిగా కూడా నవీన్ రెడ్డికి గుర్తింపు ఉంది. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో నవీన్ రెడ్డిని గుర్తుపట్టేవారు ఉన్నారు. ఆర్థికంగా రాజకీయంగా అందరికీ పరిచయస్తుడు



## అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ రిజిస్ట్రేషన్లు..!

- నందిగామ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంగరి లక్ష్మయ్య



నందిగామ, మార్చి 07 (ప్రజాజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని నందిగామ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొంగరి లక్ష్మయ్య అన్నారు. నందిగామ మండల కేంద్రంలో రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 621 లోని ప్రభుత్వ భూమి ఒక ఎకరా 20 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై అప్పటి అధికారులపై క్రిమినల్ కేసు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఒక చిన్న సర్టిఫికెట్ ఇవ్వాలంటే విచారణ చేసి ఇస్తామని ఆఫీసు చుట్టూ తిప్పుతారు, కానీ కోట్ల రూపాయల ఆస్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. నందిగామ తహసిల్దార్ కార్యాలయంలో అసలు ఏమి జరుగుతుందని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలి..!

- విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..!







నందిగామ, మార్చి 07 (ప్రజాజ్యోతి): రాబోయే వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని ముందు జాగ్రత్తలో భాగంగా విద్యుత్ అధికారులకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం కొత్తూరు నందిగామ మండలంలో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేసవికాలంలో వినియోగదారులకు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా ఉండాలని ముఖ్యంగా రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు గోపయ్య, యాదయ్య, ఏడి రవీందర్, మాధవరావు, ఏఈ లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, హరినాథ్ రెడ్డి, కొందరు కృష్ణ, రాజు, ఎంపీటీసీలు కృష్ణ, కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి





కీసర. మార్చి.07(ప్రజా జ్యోతి ) నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనాగారం,రాంపల్లి నాల క్లీనింగ్ చేయుటకు గాను పట్టణ ప్రగతి నిధుల ద్వారా రూ.10 లక్షలు ,రాంపల్లి హిందూ గ్రేవ్ యార్డ్ నందు బ్యాలెన్స్ పనులకు గాను పట్టణ ప్రగతి నిధులను ద్వారా రూ.15 లక్షలు,వీధి దీపాల నిర్వహణ మరియు ఎలక్ట్రికల్ బిల్స్ చెల్లించుటకు రూ .1 కోటి 98 లక్షలు రూపాయలు తీర్మానానికి ఆమోదం తెలిపారు .సమావేశమునకు వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ , మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ వార్డు సభ్యులు,గౌరవ కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ రఘు సుదర్శనం ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టమీద శ్రీను





మొయినాబాద్: మార్చ్ 7(ప్రజా జ్యోతి) అనాథాశ్రమంలో నివసిస్తున్న చిన్న పెద్ద అనే తేడా లేని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకుడు కట్టమీది శ్రీను తెలిపారు. మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కట్టమీద శ్రీను తన జన్మదిన వేడుకలను భార్య సుష్మరాణితో కలిసి బండ్లగూడ మున్సిపాలిటీ పరిధిలోని కిస్మత్ పుర్ లో గల ఆరాధన చిల్డ్రన్ హోమ్ (అనాథాశ్రమంలో) నిర్వహించుకున్నాడు. ఈ సందర్భంగా వారికి అన్నదానం ఏర్పాటు చేసి వారి మధ్యలోనే జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశాడు. ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు, బిస్కెట్లు కూడా అందజేశాడు. తన జన్మదిన వేడుకలను ఈ సందర్భంగా తన జన్మదిన వేడుకలను అనాథాశ్రమంలో నిర్వహించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో అనాథాశ్రమాలు ఉన్నాయని అందులో నివసిస్తున్న పిల్లలకు అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అనాథాశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. అందరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరాధన చిల్డ్రన్ హోమ్(అనాథాశ్రమం)లో 50 మంది విద్యార్థులు, 15 సిబ్బంది మధ్య కట్టమీద శ్రీను జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నాడు.

## సృష్టిలో స్త్రీ ప్రాముఖ్యత గొప్పది

- కేశంపేట జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి - షాద్ నగర్ టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉమెన్స్ డే



కొత్తూరు మార్చి 07 (ప్రజా జ్యోతి) సృష్టిలో స్త్రీ ప్రాముఖ్యత ఎంతో గొప్పదని కేశంపేట జడ్పిటిసి టి. విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉమెన్స్ డే పురస్కరించుకొని గురువారం పాఠశాలల్లో ఉమెన్స్ డే ని పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ మజీద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ నాగమణి కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల, ఫెమినా మహిళ సేవ సంఘం నిర్మాకురాలు అలియా సుల్తానాలు హాజరైనారు. మన జీవితంలో, ప్రతి స్త్రీ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు వాటిలో అంతిమమైనది తల్లి ఆని ఆమె త్యాగాలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఆమె తన బిడ్డ సంతోషంగా చూడటం కోసం మన కోసం చేస్తుంది మరియు దాని కోసం మనం ఎప్పటికీ తిరిగి చెల్లించలేము. ఒక స్త్రీ తన సౌకర్యాన్ని త్యాగం చేస్తూ మన జీవితంలో మన కోసం చేసే ప్రతి పని ఎల్లప్పుడూ అమూల్యమైనది మరియు ప్రశంసించబడాలి అని వచ్చిన అతిధులు మాట్లాడారు. అనంతరం విద్యార్థినిల సృష్టిలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత, అదే విధంగా స్త్రీలు ఎదుకుంటున్న సమస్యలు లపై పాటలు పై నృత్యాలు చేసి అలరించారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సింగపురం నరసింహులు నియామకం





నవాబుపేట్ మార్చి 7 (ప్రజా జ్యోతి) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామానికి చెందిన సింగాపురం నరసింహులు ను నియమిస్తూ వారికి నియామక పత్రం అందజేస్తున్న ఆల్ ఇండియా అంబెద్కర్ యువజన సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ వరుణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు అనంతరం నరసింహులు మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సమాజం చైతన్యం కోసం,సమ సమాజ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## ఏబీసీడీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఇది చేయాలంటే బీజేపీతోనే సాధ్యం

వికారాబాద్ జిల్లా ఎంఎస్పి కో కన్వీనర్ జి రవికుమార్



నవాబుపేట్ మార్చి 7( ప్రజా జ్యోతి):- ఏబిసిడి వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు మారు తుందని నవాబుపేట్ మండల కేంద్రంలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ జి రవికుమార్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్గీకరణ అనేది కేవలం బిజెపి వల్లనే సాధ్యం అవుతుందని ఇది చేయాలంటే బిజెపికి మాత్రమే సాధ్యమని అన్నారు.

## మరమ్మత్తులకు ఇచ్చారు మర్చిపోయారు

- రోజుల తరబడి మెకానిక్ షెడ్యులోనే
- తుప్పు పట్టి పోతున్న చెత్త సేకరణ వాహనాలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి:- గత ప్రభుత్వం చెత్త సేకరణ కోసం చిన్న వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో కొన్నాళ్లపాటు బాగానే కొనసాగినప్పటికీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జత సేకరణ వాహనాలు మరమ్మతులకు గురికోవడంతో హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఓ మెకానిక్ షెడ్ లో వదిలేశారు. అంతే అటువైపు చూసిన పాపానా పోలేరు దీంతో జత సేకరణ వాహనాలు తప్పు పట్టే విధంగా మారిపోయాయి. చెత్త సేకరణ వాహనాలలో టిఎస్ 34 టిఏ 9439, మరో మూడు వాహనాలు టిఎస్ 34 టిఏ 9441 కాగా, టిఎస్ 34 టిఏ 9446, టిఎస్ 34 టిఏ 9436 నంబర్లు కలిగిన వాహనాలు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మెకానిక్ షెడ్డులో పార్కింగ్ చేసి వదిలేశారు.

## రాజాపూర్ బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం

- గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం
- రాజాపూర్ కావలి రామకృష్ణ స్థానిక పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



రాజాపూర్ మార్చి 07 (ప్రజాజ్యోతి):- రాజాపూర్ ముదిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో గల జాతీయ రహదారిపై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న మృతదేహాన్ని బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, రాజాపూర్ కడాల ఆంజనేయులు, పోలీసులు, జిఎంఆర్ సిబ్బంది రాజాపూర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన మూడు నెలల లోపే...

# అభివృద్ధి సాధించి తీరింది

### ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా...

### అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి మంత్రులు...

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం మార్చ్ 7 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన మూడు నెలల లోపే రాష్ట్రంలో 28030 మందికి ఉద్యోగాలు 11062 పోస్టులకు మెగా డీఎస్సీ, 563 పోస్టులలో గ్రూప్-1 నోటిఫికేషన్ నూతనంగా నియమింపబడిన 5192 మంది లెక్చరర్లు టీచర్లు కానిస్టేబుళ్లు తోపాటు మెడికల్ సిబ్బందికి ఎల్బీ స్టేడియం లో పలువురికి నియామక పత్రాలు అందజేసిన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి అని ఈ సందర్భంగా ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి విలేకరుతో మాట్లాడారు. ఇది కాదా ప్రజాపాలన ఇది కాదా ప్రజాభివృద్ధి అని ప్రశ్నించారు. ప్రజలపై పన్ను భారం తగ్గించడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. దీనివల్ల అన్ని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లలో ఆస్తిపన్ను పై 90% బకాయిల వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వ నిర్ణయంతో లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం నిర్ణయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఇందులో భాగంగా హైదరాబాద్ రామగుండం రాజీవ్ రహదారి ఎస్ హెచ్ వన్ కారిడార్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్లు భూమి పూజ చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఈనెల 11 నుంచి తొలి విడత ఇందిరమ్మ ఇల్లు పథకం అమలవుతున్నదని ఈ పథకంలో మొదటిసారిగా భద్రాచలంలో ప్రారంభించనున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక ఏడాది నాలుగు 4,16,160 ఇండ్లు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకానికి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు అర్హులేనని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. రెండవ దశలో స్థలాలు లేని వారికి కూడా ఈ పథకము అమలుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నాదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలని పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. మీ వెంట నేనుంటా, నా వెంట మీరు ఉంటారు మనమందరం కలిసి ప్రజల అభివృద్ధికి పాటుపడదామని ఆయన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా వెలుబుచ్చారు. మానకొండూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తన వంతు బాధ్యతగా రాజీ లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన మనోగ తాన్ని వ్యక్తం చేశారు.





## మహిళ స్వావలంబనతోనే

# సమాజ నిర్మాణం

### టాపస్ జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్

కోరుట్ల మార్చ్ 7 ప్రజా జ్యోతి: మహిళా స్వావలంబనతనే నూతన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలోముందస్తు మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్ బచ్చువాల కిషన్ జుంబర్తి శంకరయ్య, మరియు మండల బాధ్యులు గాడిపెల్లి అంజయ్య, దాసరి రమేష్ మహిళా కార్యదర్శి పద్మశ్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వం మన ప్రగతికి సోపానం ప్రతి మహిళ స్వలంబనతో ముందుకు సాగుతూ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కేజీబీవీ లో పనిచేసే ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు .కేజీబీవీ ఇంచార్జ్ ఎస్ఓ స్వరూప మరియు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, ద్యావన పెల్లి విష్ణు కుమార్, మంచి కట్ల నాగరాజు, బి.శ్రీమన్నారాయణ, పిస్క రమేష్లి గార్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయురాలను సిబ్బందిని ఘనంగా సన్మానించారు.




## పురుషులతో సమానంగా మహిళలు

### ఆర్ సింగరేణి అర్జీ వన్ జిఎం శ్రీనివాస్

గోదావరిఖని, మార్చి 7 (ప్రజా జ్యోతి) మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా భావిస్తున్నారని సింగరేణి ఆర్ జి వన్ జిఎం చింతల శ్రీనివాస్ సేవా అధ్యక్షురాలు చింతల చింతల లక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ వుహిళా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి , (ఎస్ సి ఈ దబ్ల్యు) రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆర్ జి 1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాసు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా ఇలా రకరకాల పోషించుతూ.. సమన్వయంతో తనదైన శైలిలో సమయంతో పరుగులు తీస్తూ అందరికీ కావలసినవి సకాలంలో అందిస్తూ అక్షయపాత్రలా అందరికీ అన్ని అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళా కష్ట పడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని. పస్తుతం మహిళలు పురుషులకు సమానంగా అన్నీ రంగాలలో రాణిస్తున్నారని అన్నారు, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, కలెక్టర్ , ఐ.పి.ఎస్, డాక్టర్ , లాయర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్ట పడి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.ప్రస్తుతం పోలీస్, బ్యాంక్స్, రైల్వే, గౌవర్నమెంట్ ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే మహిళలలో చైతన్యం వచ్చిందని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, పర్సనల్ ఏజీఎం లక్ష్మి నారాయణ , లేడిస్ క్లబ్ సెక్రటరి చిలక లక్ష్మి, కో అర్డినేటింగ్ అధికారి అండ్ సీనియర్ పి.ఓ బంగారు సారంగ పాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, కొ-ఆర్డినేటర్ తిరుపతి సేవా శిక్షకులు పాల్గొన్నారు.












## బీజేపీ అనుసరిస్తున్న విధానాలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

సిరిసిల్ల, మార్చి 7, (ప్రజాజ్యోతి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలపై ఒత్తిడి చేస్తూ వ్యవహరిస్తున్న తీరుపై రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం సిరిసిల్ల పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ శాఖ ముందు కాంగ్రెస్ నాయకులు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనే ఎల్లప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, గడ్డం మధుకర్, నీలి రవీందర్, రాగుల జగన్, రిసిల్ల నియోజకవర్గం లోని పలు మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


















# రేషన్ మాఫియాకు చెక్ పడేనా...!

**-దర్జాగా కొనసాగుతున్న రేషన్ దందా -అధికారుల మౌనం వెనుక అంతర్యమేమిటో... ?**

**-ఇంటింటికి తిరుగుతూ బియ్యం కొనుగోలు .. ఆటోలలో తరలిస్తున్న వైనం**

**-బొలెరో, లారీలలో బియ్యాన్ని గుట్టుగా రవాణా -దాడులు చేసిన మారని తీరు**

ఇల్లందు/ టేకులపల్లి, మార్చి 7, ప్రజాజ్యోతి: పేద ప్రజల ఆహార భద్రత కొరకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం మాఫియా వల్ల టేకులపల్లిలో పక్కదారి పడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పేదల ఆహారం కొరకు అందించే రేషన్ బియ్యం అక్రమార్కులకు ఆర్థిక వనరులుగా మారాయి. రేషన్ బియ్యం అధిక ప్రజలు తినకపోవడం వల్ల మాఫియా రూ.7 నుంచి రూ.10 కొనుగోలు చేసి దర్జాగా మిల్లర్లకు రూ. 25 కు అమ్ముతున్నట్లు పక్కా సమాచారం. మమ్ములను ఎవరు ఏమి చేయలేరనే ధీమాలో పగలు,రాత్రి తేడా లేకుండా ఇంటింటికి తిరుగుతూ బియ్యాన్ని ఆటోలలో తరలిస్తూ ఓ రహస్య ప్రదేశంలో నిల్వ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా రేషన్ బియ్యం నిల్వలు భారీగా అయ్యాక రైస్ మిల్లర్లతో మాట్లాడుకొని వారు పంపే లారీలు లేదా అక్రమార్కుల వద్ద ఉన్న బొలెరో వాహనాలలో మిల్లులకు తరలించడం విశేషం. టేకులపల్లిలో ఇంతలా రేషన్ బియ్యం మాఫియా కొనసాగుతుంటే అధికారుల మౌనం వెనుక అంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. ఎవరో సమాచారం ఇస్తేనే దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందే తప్ప పూర్తి స్థాయిలో కట్టడి చేయడం లేదనే విమర్శలు లేకపోలేదు.




అధికారులకు తాము సహకరిస్తున్నామని ఏదైనా ఇబ్బంది జరిగితే వారే చూసుకుంటారని మాఫియా బహిరంగంగా మాట్లాడడం గమనార్హం. దింతో రేషన్ దందా మూడు లారీలు...ఆరు బోలెరోల ట్రిప్ లుగా విరజిల్లుతుందనే చెప్పొచ్చు. అధికారులు దాడులు చేసినప్పటికీ మరల వారి దందాను కొనసాగించడం విశేషం. టేకులపల్లి మండలంలో 21 రేషన్ షాపులలో 13737 రేషన్ కార్డులు ఉన్నాయి. అంతేకాకుండా 202506 కేజీల రేషన్ బియ్యం డీలర్లకు పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేసిన దాఖాలాలు లేవు. మరి ముఖ్యంగా కొన్ని రేషన్ దుకాణాలలో డీలర్లే లబ్ధిదారునితో మాట్లాడి మీరు వచ్చి వీరి ముద్ర వేసి వెళ్ళండని మీకు కిలో బియ్యానికి రూ. 7 నుంచి, రూ. 10 ఇస్తామని బేరాలు ఆడుతున్నట్లు పక్కా సమాచారం. ఆ తరువాత రేషన్ మాఫియా నిర్వాహకులకు సమాచారం ఇచ్చి ఏదో ఒక సమయంలో రేషన్ షాపు నుండి ఆ బియ్యాన్ని



సరఫరా చేసి రహస్య ప్రదేశాలలో నిల్వ ఉంచుతున్నట్లు తెలుస్తుంది. అర్ధరాత్రి దాటిన తరువాత భారీగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని దర్జాగా ఇతర ప్రాంతాలకు రవాణా చేయడం జరుగుతున్నట్లు స్పష్టమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టేకులపల్లిలో దర్జాగా కొనసాగుతున్న రేషన్ బియ్యం మాఫియాకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## యూనియన్ బ్యాంకులో ఘనంగా మహిళా దినోత్సవం

ఎర్రుపాలెం, మార్చి 7, ప్రజాజ్యోతి: మండలంలోని జమలాపురం గ్రామంలో గల యూనియన్ బ్యాంకులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బ్యాంకు సీనియర్ మహిళ ఖాతాదారులైన వాసిరెడ్డి శివకుమారి, సామునూరి సుశీలమ్మ



లను బ్యాంకు మేనేజర్ సిస్ట శ్రీనాథ్ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ బ్యాంకు సిబ్బంది తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. మహిళలు బ్యాంకులు అందించే సేవలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్, ఆర్డిఓ సుహాన్ భరద్వాజ్, క్యాషియర్ రవికుమార్, డి బాలకృష్ణ, గోల్డ్ అప్రైజర్ ఎస్ వాసు, సిబ్బంది బాణావత్ శివాజీ, ధరావత్ పల్లవి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన రామలింగేశ్వర స్వామి దేవస్థానం

కారేపల్లి,మార్చి 7, ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం స్వామి వారి కళ్యాణం నేడు శుక్రవారం శివరాత్రి పర్వదిన సందర్భంగా అత్యంత వైభవోపేతంగా



జరపబడుననీ వ్యవస్థాపక ధర్మకర్త పరస పట్టాభి రామారావు,కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం దేవాలయంలో ఏకవార రుద్రాభిషేకములు, అష్టోత్తర గోత్రనామ అర్చనలు,మంగళశాసనం,స్వామివార్ల పల్లకి సేవ,రాత్రి శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం రాస్వామివారి లింగోద్భవకాల అభిషేకం తదితర విశిష్ట పూజా కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. తిరిగి శనివారం ఉదయం నిత్యార్చన,అభిషేకాలు,శ్రీ ఆంజనేయస్వామి వారికి ఆకుపూజ సాయంత్రం గేటుకారేపల్లి,మేకలతండ,దుబ్బతండ గ్రామాల్లో పురవీధి సేవలు ఘనంగా నిర్వహించబడతాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని,స్వామివారి దివ్యకళ్యాణం తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగలరనీ పేర్కొన్నారు.

## జాతరకు కోటిలింగాల ముస్తాబు

### నేటి నుండి మూడు రోజులు జాతర.

కారేపల్లి, మార్చి7, ప్రజా జ్యోతి సింగరేణి మండలంలో కోటమైసమ్మ జాతర తర్వాత అతిపెద్ద జాతర కోటిలింగాల జాతర. ప్రతి ఏడాది శివరాత్రిరోజు ప్రారంభమై మూడు రోజులు నిరాటంకం జరిగే ఈ జాతరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేసింది. సింగరేణి మండలం పోలంపల్లి సమీపంలోని కోటిలింగాల్లో శివరాత్రి సందర్భంగా ఆదివా సీ గిరిజనుల ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి మూడు రోజులు



జాతర జరుగనుంది. ప్రతి ఏడాది కోటిలింగాలలో జరుగు జాతరకు చుట్టుపక్కల జిల్లాల నుండి వేలాది మంది భక్తుల రాకతో ఆప్రాంతం శివనామ స్మరణలతో మారుమోగిపోతుంది. కోటిలింగాల బుగ్గ వాగు వద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయంభుడు గా వెలిశారు. ఈప్రాంతంలో జలం భూమి నుండి పైకి ఉబికి వస్తుండటం ఆ నీటి కోసం భక్తులు పోటీపడి తుంటారు. ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 108 శివలింగాలు, నాగేంద్రుడు, సాలేపురగు, భక్తకన్నప్ప శివలింగానికి పూజలు చేస్తున్న వంటి ఆకృతులు దాతల సహకారంతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింపజేశారు. ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో బయ్యారం, గార్ల, ఇల్లందు, టేకులపల్లి మండలాల జనం తరలివస్తుంటారు.

భక్తులకు కనీస వసతులుకల్పిస్తున్నాం- ఆలయ చైర్మన్ చీమల కృష్ణయ్య.

కోటిలింగాల జాతరకు వచ్చే భక్తులకుకనీస వసతులు కల్పిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ చీమల కృష్ణయ్య తెలిపారు. త్రాగునీటి అవసరాలు తీర్చటానికి మంచినీటి ట్యాపులు, స్నానాలకు కోటిలింగాల ఏరు నుండి మోటర్లు పెట్టి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు దర్శనం చేసుకునేందుకు దర్శనానంతరం సేదతీరేందుకు టెంట్లు సైతం ఏర్పాటు చేశామన్నారు. కాగా జాతర ఏర్పాట్లను కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఏన్కూర్ – మార్చి 7, ప్రజా జ్యోతి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏనుకూరు మండలంలోని ఐకెపి కార్యాలయంలో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీని నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ,మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని పలువురు వ్యక్తులు కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎండిఓ రమేష్, ఐకెపి ఎపిఎం హరినారాయణ, సీసీలు, గ్రామ దీపికలు,గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



## మహిళా పోలీసుల పనితీరు ప్రశంసనీయం : ఎస్పీ రోహిత్ రాజు

### ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, మార్చి 7, ప్రజాజ్యోతి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఎస్పీ గురువారం కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.





ముందుగా ఎస్పి జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని, పిల్లలను చూసుకుంటూ తమ తమ విధులను భాధ్యతగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలు తమ పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవడంలో ఖచ్చితమైన అవగాహన, ప్రణాళిక కలిగియుంటారని తెలియజేసారు. పోలీస్ శాఖలో పనిచేసే మగవారితో సమానంగా మహిళా అధికారులు కూడా నిరంతరం ధైర్యంగా ప్రజలకు సేవ చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా సిబ్బంది, అధికారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల గచ్చిబౌలిలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్న కుమారిని ప్రత్యేకంగా సన్మానించారు.

తరువాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధికారులు, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఎస్పి సమక్షంలో కేకును కట్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ అధికారులు సిబ్బంది తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు,కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, షీ టీం ఇంచార్జి ఆరెఎస్పై రమాదేవి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగంలో ఆధునిక విజ్ఞానాన్ని జోడిస్తే మెరుగైన ఫలితాలు

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం క్రైమ్, మార్చి 7, ప్రజాజ్యోతి: వ్యవసాయ రంగంలోకి వచ్చిన నూతన పద్ధతులలో అవలంబిస్తే తక్కు ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు వీలుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. త్రి ఇంక్లైన్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం



ఏర్పాటుచేసిన కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో కూనంనేని మాట్లాడాతూ వ్యవసాయరంగంలో అధునాతన పరిజ్ఞానాన్ని జాడిస్తేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుతం అధునాతనమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వాటి ద్వారా పెట్టుబడితోపాటు సమయం ఆదా అవుతుందని చెప్పారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందజేయాలని, శాస్త్ర వేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే అంశాలపై రైతులకు అవగాహల కల్పించాలని కోరారు., ఈ సందర్భంగా పలువురు అభ్యుదయన రైతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వివిధ కంపినీలు, వివ్యవసాయ శాఖా అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్ను తిలకించారు. కార్యక్రమంలో అధికారులు బాబు రావు, సూర్యనారాయణ, వెంకట్రావు, దామోదరరెడ్డి, వీరహన్మంతరావు, అలీ, రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రవి సీడ్స్ అధినేత రవి, వ్యవవసాయ శాఖా, అనుబంధ శాఖల అధికారులు దేశి డీలర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలుష్యంతో అంతుచిక్కని విష జ్వరాలు

సత్తుపల్లి, మార్చి 8:(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు అంతు చిక్కని విష జ్వరాలతో విలవిలాడుతున్నారు. చిన్న పిల్లల దగ్గర నుండి ముసలి వారి వరకు ఈ జ్వరం బారిన పడ్డారు. కాలనీలో ఒక్కరోజు వ్యవధి లోనే 20 మంది ఈ జ్వరం బారిన పడటం గమనార్హం. తీవ్రమైన ఒళ్ళు,కీళ్ల నొప్పులు, జ్వరం, వాంతులు తో కూడిన లక్షణాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మా కాలనీకి అతి సమీపాన





నిర్మించిన సైలోబంకర్ నుండి వెలువడే బొగ్గు మసి వల్లనే మాకు ఇలాంటి రోగాలు సంక్రమిస్తున్నాయని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా సింగరేణి అధికారులు స్పందించి మా ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు. ఈ జ్వరాలపై ప్రభుత్వ వైద్యాధికారిని వివరణ కోరగా కిష్టారం లోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మాత్రమే పై లక్షణాలతో ఆసుపత్రిలో చేరుతున్నారని రక్త పరీక్షలు నిర్వహించిన టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలుగా నిర్ధారణ కావడం లేదని ఇతర పరీక్షల కోసం రక్త నమూనాలను ఖమ్మం పంపినట్లు వివరించారు.

ఎమ్మెల్యే చొరవతో హెల్త్ క్యాంప్

మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు అంతుచిక్కని విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలుసుకొని తక్షణమే కాలనీవాసులకు వైద్య సహకారాలు అందాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి గంగారం పి.హెచ్.సి వైద్య అధికారి అవినాష్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం అంబేద్కర్ నగర్ కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించి వైద్య




సేవలు అందించారు. ఇబ్బందికర ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారిని అంబులెన్స్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కళా రంగంలో రాణిస్తున్న నట శిరోమణి నంద్యాల సత్య కుమారి

### తండ్రి ప్రోత్సాహంతో నాటక రంగ ప్రవేశం

కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి): ఆమె ....చక్కని ఆహార్యంతో రంగస్థల వేదిక పైకి ప్రవేశిస్తే ప్రేక్షకులు మై మరిచిపోతారు ఆమె నటన సౌరభవం రంజింప చేస్తుంది.



స్త్రీ,పురుషుల పాత్ర ఏదైనా అలవోకగా జీవం పోసి రాణిస్తారు.సజీవదృశ్యమైన నాటకం తన ప్రాణంగా కళను పోషిస్తున్నారు.అక్షరజ్ఞానం లేని కళాకారిణి పద్యాలను సులువుగా చెప్పడం లో ఆమెకు ఆమె సాటి.పౌరాణిక నాటకంలో పద్యం పాడితే ప్రేక్షకులు పరవశించి పోతారు,ఒదిగి పోతారు.ఆమె ఎవరో కాదు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబంజర్ గ్రామానికి చెందిన నంద్యాల సక్కు అలియాస్ సత్య కుమారి.పౌరాణికం,సాంఘికం, జానపద నాటకాలు, బుర్రకథలు ఇలా అన్ని రంగాల్లో ముప్పై ఏళ్లుగా అప్రతిహాత ప్రదర్శనలతో జాతీయ స్థాయి అవార్డులు సాధిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డగా జిల్లాకు వన్నె తీసుకొచ్చారు.

తండ్రి నుంచి అందిపుచ్చుకున్న కళ

పైళ్ళ రాఘవులు నాటకరంగ కళాకారుడు.ఆయన ఆరో సంతానంగా పుట్టిన సక్కును చిన్ననాటి నుంచి నాటకాల వద్దకు తండ్రి వెంట వెళ్లే వారు. దీంతో నాటకరంగంపై మక్కువ పెంచుకున్నారు.స్వతహాగా రంగస్థలం ప్రవేశం ఉన్న కుటుంబం కావడం,కళపై అభిమానం,తండ్రి ప్రోత్సాహంతో వీరయ్య నాయుడు,పిచ్చేశ్వరరావు గురువుల వద్ద శిక్షణ తీసుకొని ఆమె కూడా తన పదిహేనో ఏటే రంగస్థలంపై కాలు మోపారు. ఆనాటి నుంచి విభిన్న పాత్రలను పోషిస్తూ పలువురి ప్రశంసలతోపాటు అనేక బిరుదులు,సత్కారాలు పొందారు.జాతీయ,



రాష్ట్ర స్థాయి అవార్డులు సైతం గెల్చుకున్నారు.ఒక్కో ఏడాదిలో అరవైకిపైగా ప్రదర్శనలు చేస్తూ నాటకరంగంలో రాణిస్తున్నారు.

ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాత్రలు

సత్యహరిశ్చంద్ర నాటకంలో చంద్రమతి పాత్రకు ఎక్కువ బహుమతులు తెచ్చి పెట్టాయి. బ్రహ్మం గారి నాటకంలో ఆదాంబీ,ఈశ్వరీ పాత్రలతో పాటు,రామాంజనేయ యుద్ధం నాటకంలో శాంతిమతి, తిరుపతమ్మ నాటకంలో తల్లి పాత్ర,పూలరంగడు నాటకంలో ఎస్సై పాత్ర ఇలా లింగబేధం లేకుండా కళాభిమానులను అలరించే పాత్ర లతో ఆహుతులను మెప్పిస్తున్నారు .

అవార్డులు.. బిరుదులు

2016లో కళాసౌరభ అవార్డు అందుకున్నారు.2017లో విశాఖపట్నంకు చెందిన మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఉగాది పురస్కార్,2018లో వే ఫౌండేషన్ జాతీయ స్థాయి కళాకారిణి అవార్డును,2023 మార్చి 18 వ తారీఖున కళావాణి బిరుదు బంగారు అంగులీకం అందుకున్నారు. జాతీయ,రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయి. గాంధర్వ గాయని,గాన సుధ, నటగానమంజరి,జూనియర్ గూడురు సావిత్రి,కళ సౌరోభామ,నటగాన కోకిల, నాట్య మయూరి,మాధుర్యగాన కోకిల,కళావాణి బిరుదులు అందుకున్నారు.

కళలను ప్రోత్సహించాలి

రంగస్థలంలో అత్యంత ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న సత్యకుమారి కళాభిమానాన్ని పొందారు.అంతరించిపోతున్న నాటక రంగంలో మొక్క వోని దీక్షతో నాటకాలను ప్రదర్శిస్తూ మన్నలను పొందుతున్నారు, నాటక రంగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు.పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ తమ పాత్రను బ్రతికిస్తున్న కళా శిరోమణి నంద్యాల సత్యకుమారి కళాకారులకు స్ఫూర్తినిస్తుంది.

